

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించగలరు
సెల్ : 9182 474 575

www.rajamudranews.com
అక్షర రాజముద్ర
ప్రతి అక్షరం - ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక
AKSHARA RAJAMUDHRA
RNI No: TELTEL/2024/86684

విలేకరులు కావలెను
'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.
సంప్రదించాల్సిన చిరునామా..
సెల్ : 9182 474 575

| మేడ్చల్-మల్కాజ్‌గిరి | ఆదివారం | 5.04.2026 | సంపుటి: 3 | సంచిక: 64 | పేజీలు : 8 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| MEDCHAL-MALKAJGIRI | SUNDAY | 5.04.2026 | VOLUME : 3 | ISSUE : 64 | PAGES: 8 | COST: 2/- |



# అభివృద్ధి అద్భుతః అనాది



- భక్తుల విశ్వాసాలను పరిగణనలోకి తీసుకోవాలి
- బాసర ఆలయం వద్ద ఈవీలను వాడాలి
- 6న అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష

హైదరాబాద్,ఏప్రిల్ 4:
బాసర జ్ఞాన సరస్వతి ఆలయ అభివృద్ధి అద్భుతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, భక్తుల విశ్వాసాలను గౌరవిస్తూ శాస్త్ర ప్రకారం ఆలయ అభివృద్ధి ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బాసర ఆలయ అభివృద్ధిపై ఉన్నతాధికారులతో తన క్యాంప్ కార్యాలయంలో శనివారం జరిగిన సమీక్షలో ఆలయ అభివృద్ధికి సంబంధించి మాస్టర్ ప్లాన్‌పై చర్చించారు. బాసర ఆలయ అభివృద్ధికి సంబంధిచిన మాస్టర్ ప్లాన్ ను ముఖ్యమంత్రికి అధికారులు వివరించగా ఆయన పలు సూచనలు చేశారు. భవిష్యత్ అవసరాలను, రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రోడ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆలయ పరిసరాల్లో విద్యుత్ వాహనాలను మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా

మిగతా 2వ పేజీలో..

## బాసర మాస్టర్ ప్లాన్‌కు సీఎం రేవంత్ ఓకే

అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షించిన రేవంత్ రెడ్డి 2

### గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్

## కార్యాలయంపై దాడి






2

## రేవంత్‌రెడ్డి ఆదేశాలతోనే దాడి

- బీహార్ గ్యాంగ్‌ను తలపిస్తున్న కాంగ్రెస్ నాయకులు
- గూండాలతో దాడి చేయించడమేనా ప్రజాపాలన
- కేసీఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడిని ఖండించిన హరీష్

2





### ఎల్‌డీఎఫ్ నిష్క్రమణకు కౌంట్‌డౌన్ ప్రారంభం

- వచ్చేది ఎన్డీయే ప్రభుత్వమే
- అవినీతి, మతతత్వ విధానాలే అభివృద్ధికి అవరోధాలు
- కేరళ ఎన్నికలప్రచారంలో ప్రధాని మోదీ

4



### ఇది హిందీని బలవంతంగా రుద్దే కార్యక్రమం

- సీబీఎస్ఈ త్రిభాషా విధానంపై స్టాలిన్ ఆగ్రహం

4

## రాష్ట్ర సంపద కొల్లగొడుతున్న రేవంత్



- కాంగ్రెస్ ఎన్నికల ఫండ్ కోసం తరలింపు
- బీజేపీ ఎంపీ ఈటల ఘాటు విమర్శలు

వరంగల్, ఏప్రిల్4:
రాష్ట్ర ప్రజల సంపదను రేవంత్ రెడ్డి కొల్లగొడుతున్నారని ఈటల రాజేందర్ ఆరోపణలు గుప్పించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల కోసం రాష్ట్ర ప్రజల సంపదను తరలిస్తున్నారని

మిగతా 2వ పేజీలో..

## మెరుగైన పాలన యూడీఎఫ్‌తోనే సాధ్యం

- ఎన్నికల హామీల అమలులో ఎల్డీఎఫ్ విఫలం
- తెలంగాణలో హామీలు అమలు చేస్తున్నాం
- వృద్ధుల సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖ
- కేరళం ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ సీఎం భట్టి



2

## కేరళలో యూడీఎఫ్ విజయం ఖాయం

- ప్రజలను మోసగిస్తున్న సీపీఎం, బీజేపీలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

3






### బీఆర్ఎస్ ఖాతాలో

## ఇబ్రహీంపట్నం, క్యాతన్‌పల్లి

- పట్నం చైర్మన్‌గా సుదర్శన్ రెడ్డి ఎన్నిక
- క్యాతన్‌పల్లి చైర్‌పర్సన్‌గా సంధ్యారాణి
- రెండుచోట్లా ఎన్నికకు దూరంగా ఉన్న కాంగ్రెస్

2

## కాంగ్రెస్ అరాచకాలను ఓడించిన ప్రజాస్వామ్యం

- చైర్మన్, వైస్ చైర్మన్‌లకు కేటీఆర్ అభినందనలు

3

## ఫుట్‌పాత్ ఆక్రమణలపై జీహెచ్‌ఎంసీ కొరడా

ఒకేరోజు 798 దుకాణాల తొలగింపు




2

### పొంగులేటి మైనింగ్ స్కామ్ దృష్టి మళ్లింపు

- అందుకే తనపై సీబీడీ విచారణ
- హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



2



3

## మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

- బావిలోకి దూసుకెళ్లిన కారు
- ఒకే కుటుంబానికి చెందిన 9మంది మృతి




### ఖానాపూర్ మున్సిపల్ ఎన్నిక వాయిదా

- చేతులు ఎత్తే క్రమంలో కౌన్సిలర్ల మధ్య వివాదం
- జోగు రామన్న హౌజ్ అరెస్ట్

3

## సింగరేణి కార్మికులకు శుభవార్త




3

### బెడిసికొట్టిన మందుబాబుల ప్లాన్

- వాట్సాప్ గ్రూప్‌తో తనిఖీలపై ముందే హెచ్చరికలు
- ట్రాఫిక్ ఎస్ఐ ఎంటర్‌తో దొరికిపోయిన మోసం

3





### నేటి చికెన్ ధరలు

| | |
|---|---|
| ఫారం ధర లైవ్ బర్డ్ | 140 (కిలో) |
| రిటైల్ లైవ్ బర్డ్ | 167 (కిలో) |
| డ్రెస్డ్ స్కిన్‌తో | 242 (కిలో) |
| స్కిన్ లెస్ | 265 (కిలో) |

12 గుడ్ల రిటైల్ ధర ₹64

## బాసర మాస్టర్ ప్లాన్‌కు
# సీఎం రేవంత్ ఓకే

- రూ.225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి
- ఆధ్యాత్మికత ఉట్టిపడేలా నిర్మాణాలు
- 6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన
- అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షించిన రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 4:**

బాసర ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 6న బాసర సరస్వతి ఆలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. సుమారు రూ.225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించి సమగ్ర మాస్టర్ ప్లాన్ ఇప్పటికే సిద్ధం కాగా, ఆలయాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రహదారులు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఆలయ పరిసరాల్లో పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఈవీ వాహనాలనే అనుమతించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని స్పష్టం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో ఆలయ పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నియంత్రణలు ఉండాలని సీఎం పేర్కొన్నారు. భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ, ఆలయాన్ని అభివృద్ధి చేసే దిశగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు దిశా నిర్దేశంచేశారు. బాసర ఆలయ అభివృద్ధిపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను సీఎంకు అధికారులు వివరించారు. మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం. ఆలయ అభివృద్ధి అద్భుతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భక్తుల విశ్వాసాలను గౌరవిస్తూ, శాస్త్ర ప్రకారం ఆలయ అభివృద్ధి ఉండాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను, రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రోడ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పరిసరాల్లో ఈవీ వాహనాలను మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా నిబంధనలు కఠినతరం చేయాలని ఆదేశించారు. తిరుమల తరహాలో అన్ని ఆలయాల పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నిబంధనలు ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సమావేశానికి మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ నెల 6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. రూ.225 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.



# అభివృద్ధి అద్భుతః అనాలి

**మొదటిపేజీ తరువాయి**

నిబంధనలు కఠినతరం చేయాలని, తిరుమల తరహాలో అన్ని ఆలయాల పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నిబంధనలు ఉండాలని సీఎం ఆదేశించారు. ఈ నెల 6న రూ.225 కోట్లతో బాసర ఆలయ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. కాగా, సమీక్షలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఫుట్‌పాత్ ఆక్రమణలపై జీహెచ్‌ఎంసీ కొరడా

**హైదరాబాద్:**

హైదరాబాద్ నగరంలో ఫుట్‌పాత్ ఆక్రమణలపై జీహెచ్‌ఎంసీ భారీ స్థాయిలో చర్యలు చేపట్టింది. ఆరు జోన్లలో ఫుట్‌పాత్‌లను ఆక్రమించి నిర్మించిన షెడ్లు, దుకాణాలను జీహెచ్‌ఎంసీ, ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా తొలగించారు. ట్రాఫిక్ సమస్యలు, వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఆదేశాలతో ప్రధాన రహదారుల వెంట ఆక్రమణలను కూల్చివేశారు. శంషాబాద్ సర్కిల్ 18లో రాళ్లగూడ రోడ్ నుంచి బస్టాండ్ వరకు, చార్మినార్ జోన్‌లో లాడ్ బజార్ నుంచి పురానాపూల్ రోడ్, రికాబ్ గంజ్ వరకు ఆక్రమణలను తొలగించారు. రాజేంద్రనగర్ సర్కిల్‌లో పిల్లర్ నంబర్ 252 నుంచి 116 వరకు ఇరువైపుల దుకాణ సముదాయాలను తొలగించారు. గోల్కొండ జోన్‌లో జాంబాగ్ హనుమాన్ దేవాలయం నుంచి ఎంజే మార్కెట్ వరకు ఆక్రమణలు కూల్చివేశారు. ఖైరతాబాద్ జోన్‌లో యూసఫ్ గూడ సర్కిల్, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ ప్రాంతాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఫుట్‌పాత్‌లపై




ఉన్న దుకాణాలు, తాత్కాలిక షెడ్లు, వాహనాల పార్కింగ్‌లను తొలగించారు. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ఆరాంఘర్ వద్ద కూడా ఫుట్‌పాత్‌లపై ఏర్పాటు చేసిన చిరు వ్యాపారుల దుకాణాలను అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా కొంతమంది వ్యాపారుల దుకాణాల్లో సామగ్రి దెబ్బతిన్నాయని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాచారం ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టారని ఆరోపిస్తూ జాంబాగ్, అఫ్జల్‌గంజ్, మెట్టుగూడ ప్రాంతాల్లో వ్యాపారులు నిరసన తెలిపారు. మోండా మార్కెట్ పోలీస్‌స్టేషన్ వద్ద కూడా ఉద్రిక్తత నెలకొనగా పోలీసులు వారిని సముదాయించారు. మొత్తం ఆరు జోన్లలో 798 ఆక్రమణలను తొలగించినట్లు జీహెచ్‌ఎంసీ అధికారులు తెలిపారు. వీటిలో ఫుట్‌పాత్‌లపై శాశ్వతంగా ఏర్పాటు చేసిన 340 దుకాణాలు, తాత్కాలికంగా ఏర్పాటు చేసిన 458 దుకాణాలు ఉన్నట్లు వెల్లడించారు.



## గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై దాడి

**సిద్ధిపేట:**

గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసిన ఘటన కలకలం రేపింది. క్యాంప్ కార్యాలయంలోని కిటికీ అద్దాలను ధ్వంసం చేసినట్లు తెలిసింది. ఘటనకు ముందు సీఎం రేవంత్ రెడ్డి ఫోటోతో డీసీసీ ప్రెసిడెంట్ ఆంక్షా రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ర్యాలీగా బయలుదేరి క్యాంప్ కార్యాలయంలో ఫోటో ఏర్పాటు చేసినట్లు సమాచారం.

క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులే దాడి చేశారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. అయితే తాము కార్యాలయంలో సీఎం ఫోటో మాత్రమే పెట్టామని, దాడితో తమకు ఎలాంటి సంబంధం లేదని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఘటన అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద పోలీసులు మోహరించి పరిస్థితిని అదుపులోకి తీసుకు వచ్చారు. ఈ ఘటనపై మాజీ మంత్రి హరీష్ రావు స్పందిస్తూ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఇది సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో జరిగిన దాడిగా ఆరోపించారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై ఇది దాడిగా అభివర్ణించారు. రాష్ట్రంలో ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు, మీడియాపై దాడులు పెరుగుతున్నాయని విమర్శించారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని, ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు.




## బీఆర్ఎస్ ఖాతాలో
# ఇబ్రహీంపట్నం, క్యాతన్‌పల్లి

- పట్నం ఛైర్మన్‌గా సుదర్శన్ రెడ్డి ఎన్నిక
- క్యాతన్‌పల్లి ఛైర్‌పర్సన్‌గా సంధ్యారాణి
- రెండుచోట్లా ఎన్నికకు దూరంగా ఉన్న కాంగ్రెస్

**హైదరాబాద్, ఏప్రిల్ 4:**

రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. ఛైర్మన్‌గా టేకుల సుదర్శన్‌రెడ్డి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్‌గా భాజపా కౌన్సిలర్ ముత్యాల శ్యామలను ఎన్నుకున్నారు. మరోవైపు మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీని కూడా గులాబీ పార్టీ దక్కించుకుంది. ఇక్కడ ఛైర్మన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి సంధ్యారాణి, వైస్ ఛైర్‌పర్సన్ పదవిని సీపీఐ అభ్యర్థి సరిత దక్కించుకున్నారు. ఈ ఎన్నికకు కాంగ్రెస్ కౌన్సిలర్లు దూరంగా ఉన్నారు. ఇబ్రహీంపట్నం ఛైర్మన్ ఎన్నికపై కొన్ని రోజులుగా నెలకొన్నఉత్కంఠ ఎట్టకేలకు వీడింది. ఈ ఎన్నికలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఎన్నికను వాయిదా వేయాలని కాంగ్రెస్ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ 55 రోజులు క్యాంప్ నిర్వహించిందని ఆరోపించింది. ముగ్గురు కౌన్సిలర్లపై కోర్టులో కేసు కొనసాగుతున్న నేపథ్యంలో ఎన్నిక నిర్వహించడం సరైనది కాదని ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అయితే కోర్టు ఆదేశాల మేరకు ఎన్నిక నిర్వహించామని ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. దీంతో ఎన్నికల ప్రక్రియ కొనసాగింది. ఈ ఎన్నికలో సుదర్శన్ రెడ్డి ఛైర్మన్ అభ్యర్థిగా పోటీ చేయగా, కాంగ్రెస్ తరఫున ఆకుల యాదగిరి పేరును ప్రతిపాదించారు. ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలను చేతులు ఎత్తే విధానంలో నిర్వహించారు. ఎట్టకేలకు బీఆర్ఎస్ ఈ మున్సిపాలిటీని తన ఖాతాలో వేసుకుంది. గతంలో అనేక విధాలుగా గొడవలకు కారణంగా మారిన క్యాతనపల్లి మున్సిపాలిటీ పీఠాన్ని అధికారిక కాంగ్రెస్ పార్టీ దక్కించుకోలేకపోయింది. మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా బీఆర్ఎస్ కౌన్సిలర్ గొడిశెల సంధ్యారాణి ఎన్నికయ్యారు. సీపీఐ మద్దతుతో ఆమె ఛైర్‌పర్సన్ ఎన్నికల్లో విజయం సాధించారు. ఇక బీఆర్ఎస్ మద్దతుతో సీపీఐ కౌన్సిలర్ మిట్టపల్లి సరిత వైస్ ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. క్యాతనపల్లిలో బీఆర్ఎస్, సీపీఐ పొత్తు పెట్టుకోగా 22 వార్డులకుగాను 10 వార్డుల్లో బీఆర్ఎస్, 4 వార్డుల్లో సీపీఐ అభ్యర్థులు గెలుపొందారు. బీఆర్ఎస్‌సీపీఐ కూటమికి స్పష్టమైన బలం ఉన్నది. కాంగ్రెస్ అభ్యర్థులు ఏడు స్థానాల్లోనే గెలిచారు. కానీ మంత్రి వివేక్, కాంగ్రెస్ నేతల అరాచకాల వల్ల గతంలో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక ప్రక్రియ నిలిచిపోయింది. చివరకు కోర్టు ఆదేశాలతో శనివారం క్యాతనపల్లి మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నికను నిర్వహించారు. ఛైర్‌పర్సన్ ఎన్నికకు కాంగ్రెస్ కౌన్సిలర్లు దూరంగా ఉన్నారు.

## పొంగులేటి మైనింగ్ స్కామ్ దృష్టి మళ్లింపు

- అందుకే తనపై సీఐడీ విచారణ
- హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 4:**

ఇటీవల హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పోలీసు విధులకు భంగం కలిగించడం, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన కేసులో.. కౌశిక్ రెడ్డి శనివారం సీఐడీ అధికారుల ఎదుట హాజరయ్యారు. విచారణ అనంతరం ప్రభుత్వం, పోలీసులపై పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. తనను, తన కుటుంబాన్ని రాజకీయంగా వేధించడానికి ఈ విచారణలు జరుపుతున్నారని ఆరోపించారు. సీఐడీ కార్యాలయం వెలుపల మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన, ప్రస్తుత పరిణామాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. 'నేను అనని మాటలు అన్నట్లుగా చిత్రీకరిస్తున్నారు. పొంగులేటి మైనింగ్ స్కామ్ నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికే నాపై ఎథిక్స్ కమిటీ వేశారు. ప్రజల పక్షాన పోరాడటానికి నేను దేనికైనా సిద్ధం. హుజూరాబాద్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటును ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. కరీంనగర్ జిల్లా చెత్తనంతా తెచ్చి హుజూరాబాద్‌లో వేస్తే ఊరుకోం. ఆ డంపింగ్ యార్డ్ కరోనా కంటే ప్రమాదం. ఈ



విషయంలో నేను చేస్తున్న పోరాటాన్ని అణచివేయడానికి విచారణ పేరుతో అడ్డుకుంటున్నారు. ఈ నెల 7వ తేదీన హుజూరాబాద్‌లో దీక్షకు కూర్చుంటా. నేను మత మార్పిడిలపై వ్యాఖ్యలు చేసినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తా' అని అన్నారు.

## మేడారం పూజారి కుమారుడికి పరామర్శ

**వరంగల్, ఏప్రిల్ 4:**

మేడారం గద్దెల వద్ద గతనెల 25న జరిగిన ప్రమాదానికి మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ బాధ్యత వహించి తమ పదవులకు రాజీనామా చేయాలని తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి , ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి డిమాండ్ చేశారు. హన్మకొండలో □ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సమ్మక్క పూజారి కుమారుడు యువన్‌ను వారు పరామర్శించారు. బాలుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా బాలుడికి తీవ్ర నష్టం జరిగిందని తెలిపారు. మంత్రి సీతక్క వచ్చి పరామర్శించి రూ. 10వేలు చేతిలో పెట్టి వెళ్లి ఇప్పటి వరకు పట్టించుకోలేదని ఆరోపించారు. మంత్రులు ఇప్పటివరకు బాలుడిని ఆదుకునేందుకు ముందుకు రాకపోవడంపై అగ్రహం వ్యక్తం చేశారు.

# మెరుగైన పాలన యూడీఎఫ్‌తోనే సాధ్యం

- ఎన్నికల హామీల అమలులో ఎల్డీఎఫ్ విఫలం
- తెలంగాణలో హామీలు అమలు చేస్తున్నాం
- వృద్ధుల సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖ
- కేరళం ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ సీఎం భట్టి

**హైదరాబాద్,, ఏప్రిల్ 4:**

కేరళం రాష్ట్రంలో గొప్ప మార్పు కోసం, మెరుగైన సంక్షేమం కోసం, సుపరిపాలన, సెక్యులర్ పాలన కోసం ఈనెల 9న జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో యూడీఎఫ్ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆ రాష్ట్రంలోని పతనంతిట్ట నియోజకవర్గంతోపాటు పలు ప్రాంతాల్లో శనివారం ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. గత ఎన్నికల ముందు ఎల్‌డీఎఫ్ ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని ఆరోపించారు. పరిపాలన దారుణంగా పడిపోయిందని, శబరిమల ఆలయంలో కుంభకోణం జరిగిందన్న ఆరోపణలున్నాయని, నిరుద్యోగం భారీగా పెరిగిపోయిందని, పొట్ట చేత పట్టుకొని కేరళం యువత ప్రపంచం నలుమూలలకు వలస పోతుండగా ఇక్కడ వారి సీనియర్ సిటిజన్స్‌కు సరైన సంక్షేమం, ఆదరణ లేకుండా పోయిందని



భట్టి విక్రమార్క విమర్శించారు. కేరళం అంటే సెక్యులరిజం, ఉన్నత విద్యావంతులు, గొప్ప మానవీయ కోణం ఉంటుందని అంతా భావిస్తాం కానీ ఈరోజు ఆ తరహా పరిస్థితులు కనిపిం# డంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేరళం అంటే కమ్యూనిజం, మార్క్సిజం గురించి మాట్లాడతారు కానీ నేడు అది పక్కకు పోయి గూండాయిజం మాత్రమే కనిపిస్తున్నదని దుయ్యబట్టారు. కాంగ్రెస్‌వాదులు శాంతికాముకులు, సుపరిపాలన, సెక్యులరిజాన్ని కోరుకుంటారని పేర్కొన్నారు. తెలంగాణలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఈ రెండేళ్ల కాలంలో దాదాపు అన్నీ అమలు చేశామని ఆర్థిక మంత్రిగా స్పష్టంగా లెక్కలతో వివరిస్తానని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అధికారంలోకి రాగానే అమలు చేస్తుందని, ఎవరికైనా అనుమానం ఉంటే తెలంగాణ రాష్ట్రాన్ని సందర్శించి నివృత్తి చేసుకో వచ్చంటూ ఆయా పథకాలను వివరించారు. తెలంగాణ ప్రభుత్వం విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు, విద్యపై ఎక్కువ ఖర్చు చేస్తున్నామని కేరళం సీఎం ప్రకటించుకుంటున్నారు కానీ ఈరోజు తెలంగాణలో విద్యపైన అత్యధికంగా ఖర్చు చేస్తున్నామని డిప్యూటీ సీఎం వివరించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను 25 ఎకరాల్లో □ఒక్కొక్కటి రూ.200 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్నామని తెలిపారు. ఇక్కడ విద్య, వసతి అన్నీ ఉచితంగా అందజేస్తామని తెలిపారు. కేరళంలో యూడీఎఫ్‌ను అధికారంలోకి తీసుకొస్తే కాలేజీ విద్యార్థినులకు నెలకు రూ.1000 చొప్పున అందజేస్తామని, స్వయం ఉపాధి కోసం యువతకు వడ్డీ లేకుండా రూ.5 లక్షల వరకు ఆర్థిక సహాయం చేస్తామని తెలిపారు. సామాజిక పెన్షన్‌ను రూ.2 వేల నుంచి రూ.3 వేలకు పెంచుతామని, ప్రజల సీఎంగా పేరుగాంచిన కాంగ్రెస్ సీనియర్ నేత ఊమెన్ చాందీ పేరిట వృద్ధుల కోసం రూ.25 లక్షల బీమా పథకాన్ని తీసుకొస్తామని తెలిపారు. ఉపాధి కోసం యూడీఎఫ్ అధికారంలోకి రాగానే సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి వారి సంక్షేమంపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తామని, ఇళ్ల వద్ద ఉన్న పెద్దలను జాగ్రత్తగా చూసుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో సీడబ్ల్యూసీ సభ్యుడు రుద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

# కేరళలో యూడీఎఫ్ విజయం ఖాయం



**హైదరాబాద్,ఏప్రిల్ 4 :**

కేరళంలో ఈసారి రాజకీయ మార్పు అనివార్యమని, ప్రజలు ప్రత్యామ్నాయం కోసం ఎదురుచూస్తున్నారని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. యుడిఎఫ్ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన మెజార్టీతో అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేరళంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా **హైదరాబాద్, ఏప్రిల్ 3:** మన్న న్చేరీ పంచాయితీలోని కవుంకల్‌లో జరిగిన ఎన్నికల ప్రచారసభలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ గారితో కలిపి పర్యటించిన మంత్రి పొంగులేటి స్థానిక అభ్యర్థుల తరఫున ప్రచారం నిర్వహించారు. ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడిన ఆయనకు మార్పు పట్ల ఉన్న ఆకాంక్ష స్పష్టంగా కనిపించిందన్నారు. కేరళంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అవకాశం ఇస్తే తెలంగాణలో అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ మోడల్‌ను అక్కడ కూడా అమలు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ముఖ్యంగా మహిళల సాధికారత కోసం తెలంగాణలో అమలు చేస్తున్నట్లే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కేరళంలో కూడా ప్రవేశపెడతామని ప్రకటించారు. ప్రస్తుతం కేరళంలో ఉన్న సిపిఎం ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కనపెట్టి, బీజేపీని కౌంటర్ చేయడం పేరుతో రాజకీయ నాటకాలు ఆడుతోందని మంత్రి విమర్శించారు.ఈ రెండు పార్టీలు కలిసి ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లిస్తున్నాయని ఆయన అన్నారు.ఉద్యోగాల కొరత, ధరల పెరుగుదల, వంటి ప్రధాన సమస్యలను పక్కనబెట్టి, రాజకీయ ఆరోపణలతో కాలక్షేపం చేస్తున్నారని మండిపడ్డారు.కేరళ ప్రజలు ఇప్పటికే సిపిఎం ప్రభుత్వంపై విసుగు చెందారని, ఈ ఎన్నికల్లో మార్పు కోసం ఓటు వేయాలని నిర్ణయించుకున్నారని మంత్రి తెలిపారు. "ప్రజలకు పారదర్శకత, అభివృద్ధి, సంక్షేమం అందించగల శక్తి కాంగ్రెస్ పార్టీకే ఉంది. కేరళంలో యుడిఎఫ్ ప్రభుత్వం ఏర్పడటం ఖాయం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.కేరళలో ఈసారి ఎన్నికలు కేవలం ప్రభుత్వ మార్పుకే కాకుండా, ప్రజల భవిష్యత్తు మార్పుకు దారితీసే ఎన్నికలుగా నిలుస్తాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# రేవంత్‌రెడ్డి ఆదేశాలతోనే దాడి

- **బీహార్ గ్యాంగ్‌ను తలపిస్తున్న కాంగ్రెస్ నాయకులు**
- **గూండాలతో దాడి చేయించడమేనా ప్రజాపాలన**
- **కేసీఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడిని ఖండించిన హరీష్**



**హైదరాబాద్, ఏప్రిల్ 4:**

ఉద్యమ నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ క్యాంప్ కార్యాలయంపై జరిగిన దాడిని మాజీ మంత్రి, అసెంబ్లీలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో జరిగిన దాడి అని ఆరోపించారు. పట్టపగలు అధికార మదంతో విర్రవీగుతూ సోయి మరచి వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకుల తీరు బీహార్ గ్యాంగ్‌ను తలపిస్తోందని అన్నారు. ఏకంగా ప్రజా ప్రతినిధుల క్యాంపు కార్యాలయాల పైనే ముప్పేట దాడులు చేస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్లా లేనట్లా? కాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రతినిధులపై, ప్రజా సంఘాలపై, మీడియాపై దాడులు నిత్యకృత్యం కావడం సిగ్గు చేటన్నారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిపోయారా? ఎందుకు అడ్డుకోవడం లేదు ప్రశ్నించారు. ఒకవైపు హేట్ స్పీచ్ బిల్ పేరుతో ప్రజలు, ప్రతిపక్షాల నోళ్లు మూయిస్తూ మరోవైపు కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించడమేనా మీ ప్రజా పాలన.. ఇందిరమ్మ రాజ్యం అని చెబుతూ గూండా రాజ్యం అమలు చేస్తారా.. సీఎం, మంత్రులు ఇతర రాష్ట్రాల్లో పొలిటికల్ టూర్లు చేస్తూ పాలనను గాలికి వదిలేశారా అని నిలదీశారు. ముఖ్యమంత్రి, మంత్రులు ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ఉంటే ఇక్కడ పాలనను ఎవరు చూస్తారన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కార్యాలయాలపై దాడులు చేయాలని సందేశాలు ఇచ్చారా.. కాంగ్రెస్ నాయకులకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారా.. ఏడవ గ్యారంటీగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని డబ్బా కొట్టి ఇప్పుడు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు.. ఎమర్జెన్సీ పాలనను తలపిస్తున్నారు అని ఎద్దేవా చేశారు. మీ అణచివేతలకు, మీ నిర్బంధాలకు, మీ దాడులకు బిఆర్ఎస్ పార్టీ అదరదు బెదరదు అని స్పష్టం చేశారు. ప్రజాక్షేత్రంలో మిమ్మల్ని అడుగడుగునా నిలదీస్తూనే ఉంటాం, ప్రజల తరఫున పోరాటం చేస్తూనే ఉంటాం.. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడులు జరిపిన కాంగ్రెస్ గూండాలను గుర్తించి వెంటనే అరెస్టు చేయాలని రాష్ట్ర డీజీపీని డిమాండ్ చేస్తున్నామన్నారు .ఇలాంటి దాడులు ఆపకపోతే ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజలే వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి వస్తుంది.. తస్మాత్ జాగ్రత్త అని హరీశ్ హెచ్చరించారు.

**ప్రజల దృష్టి మరల్చేందుకు దాడులు : నిరంజన్ రెడ్డి**

అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విధ్వంసమే పరమావధిగా కొనసాగుతున్న కాంగ్రెస్ నాయకులు ఈసారి బీఆర్ఎస్ అధినేత, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి చేశారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గజ్వేల్‌లోని క్యాంపు కార్యాలయంలోకి చొరబడ్డ కాంగ్రెస్ కార్యకర్తలు విధ్వంసం సృష్టించారని, కేసీఆర్ క్యాంపు కార్యాలయం ప్రభుత్వ ఆస్తి.. దానిని ధ్వంసం చేయడం అంటే ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడమేనని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం చేతగాక ప్రజల దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ఇలాంటి చర్యలను ప్రోత్సహిస్తోందని మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంపైనే ఇలాంటి చర్యలకు పాల్పడితే ఇక సామాన్యులకు రక్షణ ఎక్కడ ఉందని ప్రశ్నించారు. దుండగులను గుర్తించి కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో పోలీసులు అలసత్వం వహించడం గర్హనీయమన్నారు.

## కాంగ్రెస్ అరాచకాలను
# ఓడించిన ప్రజాస్వామ్యం

**మంచిర్యాల, ఏప్రిల్ 4:**

మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికల విజయంపై కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న అరాచకాలను ఎదిరించి, మున్సిపల్ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి సాధించిన ఘనవిజయాన్ని ప్రజాస్వామ్య జయకేతనంగా అభివర్ణించారు. ఆ మున్సిపల్ పీఠాలను బీఆర్ఎస్ కైవసం చేసుకోవడం ఎంతో హర్షణీయమన్నారు. చైర్మన్, వైస్ చైర్మన్లుగా ఎన్నికైన వారికి ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విజయం కోసం అహర్నిశలు కృషి చేసిన మంచిర్యాల జిల్లా అధ్యక్షు బాల్క సుమన్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, పార్టీ యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ (బంటి)తో పాటు, పార్టీ శ్రేణులకు కేటీఆర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. మున్సిపాలిటీలను దక్కించుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్ని ప్రలోభాలు పెట్టినా, మరెన్ని ఒత్తిళ్లు తెచ్చినా వేటికీ లొంగకుండా, మొక్కవోని దీక్షతో ఒక్క తాటిపై నిలిచిన కౌన్సిలర్ల ధైర్యానికి ఆయన సెల్యూట్ చేశారు. అలాగే క్యాతనపల్లి విజయంలో మిత్రపక్షమైన సిపిఐ కామ్రేడ్లు కనబరిచిన పోరాట పటిమ ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. అణచివేతకు, బెదిరింపులకు, అవినీతి అక్రమాలకు తావులేదని ఈ ఎన్నికల తీర్పు స్పష్టంగా తేల్చి చెప్పిందని కేటీఆర్ అన్నారు. కేవలం రెండున్నరేళ్లలోనే ప్రజావ్యతిరేకతను మూటగట్టుకున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజాక్షేత్రంలో కౌంట్ డౌన్ మొదలైందంటూ అటు పంచాయతీ, ఇటు మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీకి ముచ్చెమటలు పట్టించిన గులాబీ జెండా సైనికులను పార్టీ ఎప్పటికీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ విజయాలు అందించిన స్ఫూర్తితో ముందుకు సాగాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను అడుగడుగునా విధ్వంసం చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కారుకు రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెబుతామని కేటీఆర్ హెచ్చరించారు.

# మహారాష్ట్రలో ఘోర ప్రమాదం



**ముంబై, ఏప్రిల్ 4:**

మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న బావిలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో కారులో ఉన్న తొమ్మిది మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వారంతా ఒకే కుటుంబానికి చెందిన వారని మృతుల బంధువులు తెలిపారు. నాసిక్ జిల్లా డిండోరీ తాలూకాలో ఈ ప్రమాదం జరిగింది. శివాజీ నగర్‌లో ఓ శుభకార్యానికి హాజరై తిరిగి తమ స్వగ్రామానికి వెళ్తుండగా వారిని మృత్యువు కబళించింది. నాసిక్ జిల్లాలోని డిండోరీ ప్రాంతానికి చెందిన సునీల్ దత్తాత్రేయ దర్గుడే (34) తన భార్య రేష్మా దర్గుడే (30), కుమార్తె రాఖీ అలియాస్ గుణవతి దర్గుడే, వదిన ఆశా దర్గుడే (32), ఆమె కుమారుడు శ్రేయాస్ దర్గుడే, కుమార్తె శ్రిష్టి దర్గుడేతో కలిసి కారులో శివాజీనగర్‌లో శుక్రవారం రాత్రి జరిగిన ఓ ఫంక్షన్‌కు వెళ్లారు. వేసవి సెలవులు కావడంతో.. ఫంక్షన్ అనంతరం రేష్మా దర్గుడే మేనకోడళ్లు మాధురి, శ్రావణి.. ఆశా దర్గుడే మేన కోడలు సమృద్ధి కూడా వారితో ఇండోర్ కు బయలుదేరారు. తిరుగు ప్రయాణంలో డిండోరీ తాలూకా కేంద్రంలో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న ఓ బావిలోకి దూసుకెళ్లింది. గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్స్ సహాయక చర్యలు చేపట్టారు. క్రేన్ సాయంతో కారును బయటికి తీశారు. ఆ కారులో ఎనిమిది మృతదేహాలు ఉన్నాయి. కారు నుంచి బయటపడిన మరో బాలిక మృతదేహాన్ని గజ ఈతగాళ్లు వెతికి వెలికి తీశారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టానికి పంపించారు. ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీస్తున్నట్లు తెలిపారు. ప్రమాద సమయంలో సునీల్ దత్తాత్రేయ దర్గుడే కారు నడుపుతున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందన్నారు. ప్రమాదంలో మరణించిన ఆరుగురు పిల్లలు 7 నుంచి 14 ఏళ్ల మధ్య వయసు వారేని తెలిపారు. ఆ ఆరుగురిలో ఒకరు బాలుడు, ఐదుగురు బాలికలు ఉన్నట్లు చెప్పారు.



# సింగరేణి కార్మికులకు శుభవార్త

- **సహజరణానికి కూడా పదిలక్షల బీమా**

**హైదరాబాద్, ఏప్రిల్ 4:**

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కార్మికుల సంక్షేమం దిశగా మరో కీలక అడుగు పడింది. సింగరేణి యాజమాన్యం తీసుకున్న ప్రత్యేక చొరవతో, కార్మికులకు లభించే బీమా సౌకర్యం ఇప్పుడు మరింత విసృతమైనది. ఇకపై ప్రమాదవశాత్తు జరిగే మరణాలకే కాకుండా, సహజ మరణానికి కూడా రూ. 10 లక్షల ఉచిత బీమా పథకాన్ని అమలు చేయాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్ణయించింది. సాధారణంగా బ్యాంకులు ప్రమాద బీమాను మాత్రమే అందిస్తుంటాయి. అయితే, సింగరేణి కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని యాజమాన్యం యూనియన్ బ్యాంక్ అధికారులతో జరిపిన చర్చలు సఫలమయ్యాయి. కార్మికులందరికీ జీతాల ఖాతాలు అదే బ్యాంకులో ఉండటంతో, సామాజిక బాధ్యతలో భాగంగా ఈ అదనపు ప్రయోజనాన్ని కల్పించేందుకు బ్యాంక్ అంగీకరించింది.సింగరేణిలో పని చేస్తున్న కార్మికులందరికీ ఇది వర్తిస్తుంది. ఈ నూతన బీమా విధానం ఈ నెల 1వ తేదీ నుండే అమలులోకి వచ్చింది. దీని కోసం కార్మికులు ఎటువంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు. ఇది పూర్తిగా ఉచితంగా అందించే సేవ. సింగరేణి వంటి కష్టతరమైన వృత్తిలో ఉన్న కార్మికులకు ఈ పథకం పెద్ద అండగా నిలవనుంది. విధి నిర్వహణలో కాకుండా, ఇంటి వద్ద సహజంగా మరణించినా వారి కుటుంబాలకు ఈ 10 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందుతుంది. ఇది కార్మిక కుటుంబాల్లో భరోసాను నింపుతోంది. సింగరేణి చరిత్రలో ఇలా సహజ మరణానికి కూడా భారీ మొత్తంలో బీమా వర్తించడం ఇదే తొలిసారి అని కార్మిక సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. యాజమాన్యం, యూనియన్ బ్యాంక్ తీసుకున్న ఈ నిర్ణయంపై కార్మికుల నుండి ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

# ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు

**హైదరాబాద్, ఏప్రిల్ 4:**

హైదరాబాద్ నగరంలో ఫుట్‌పాత్ ఆక్రమణలపై జీహెచ్ఎంసీ కొరడా ఝుళిపించింది. ఆరు జోన్లలో ఫుట్‌పాత్‌లను ఆక్రమించి చేపట్టిన అక్రమ నిర్మాణాలు, షెడ్లను జీహెచ్ఎంసీ సిబ్బంది తొలగిస్తున్నారు. జాంబాగ్ వద్ద ఆక్రమణల తొలగింపు చర్యలను కమిషనర్ ఆర్.వి.కర్ణన్ పరిశీలించారు. అత్తాపూర్ సర్కిల్ వద్ద రోడ్డును ఆక్రమించి చేపట్టిన నిర్మాణాల కూల్చివేతను అధికారులు చేపట్టారు. ఆరాంఘర్ నుంచి డెయిరీ ఫామ్ చౌరస్తా వరకు అక్రమ నిర్మాణాలు వెలిశాయి. దీంతో రంగంలోకి దిగిన అధికారులు భారీ బందోబస్తు మధ్య కూల్చివేతలు చేపట్టారు. పోలీసులతో యజమానులు వాగ్వాదానికి దిగడంతో ఇక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

# ఖానాపూర్ మున్సిపల్ ఎన్నిక వాయిదా

- **చేతులు ఎత్తే క్రమంలో కౌన్సిలర్ల మధ్య వివాదం**
- **జోగు రామన్న హౌజ్ అరెస్ట్**




**నిర్మల్, ఏప్రిల్ 4:**

ఖానాపూర్ ఛైర్మన్ ఎన్నిక నేపథ్యంలో కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. చేతులు ఎత్తే క్రమంలో కౌన్సిలర్ల మధ్య వివాదం నెలకొంది. అధికారులతో ఎమ్మెల్యే, కాంగ్రెస్ కౌన్సిలర్లు వాగ్వాదానికి దిగారు. దీంతో నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక వాయిదా పడింది. మళ్లీ ఎప్పుడు నిర్వహిస్తారన్న దానిపై సందిగ్ధత నెలకొంది. ఛైర్మన్ ఎన్నిక సందర్భంగా చేతులు ఎత్తే క్రమంలో కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అధికారులతో ఎమ్మెల్యే బొజ్జు, కాంగ్రెస్ కౌన్సిలర్లు వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలోనే సమావేశం నుంచి ఎమ్మెల్యే బయటకు వెళ్లిపోయారు. మరోవైపు మున్సిపల్ కార్యాలయం ఎదుట భాజపా, బీఆర్ఎస్ సభ్యులు ఆందోళనకు దిగారు. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అధికారులను ఆయన బెదిరిస్తున్నారని ఆక్షేపించారు. ఇలావుంటే ఛైర్మన్ ఎన్నిక సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జోగు రామన్నను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఆదిలాబాద్‌లోని ఆయన ఇంటికి వెళ్లిన పోలీసులు హౌస్ అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి హోంశాఖను తన అధీనంలో ఉంచుకొని ప్రశ్నించే వారిని అక్రమ అరెస్టులు చేయించి జైలుకు పంపడమే లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యబద్ధంగా జరగాల్సిన మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికను వాయిదా వేసి కాంగ్రెస్ ప్రభుత్వం అధికార దాహంతో బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని మండిపడ్డారు. మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక బీఆర్ఎస్‌కు అనుకూలంగా మారడంతో కుట్రపూరిత చర్యలకు దిగజారడం శోచనీయమని ఆరోపించారు. రాజ్యాంగ నియమాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఉల్లంఘిస్తుందని విమర్శించారు. ప్రజాస్వామ్యంగా జరగాల్సిన ఎన్నికలు పోలీసుల పహారా మధ్య వారికి అనుగుణంగా మార్చుకునే కుతంత్రాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీకి గట్టి గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.



# బెడిసికొట్టిన మందుబాబుల ప్లాన్

- **వాట్సాప్ గ్రూప్‌తో తనిఖీలపై ముందే హెచ్చరికలు**
- **ట్రాఫిక్ ఎసఐ ఎంటర్‌తో దొరికిపోయిన మోసం**

**పెద్దపల్లి, ఏప్రిల్ 4:**

**హైదరాబాద్, ఏప్రిల్ 3:** ...ప్పించుకునేందుకు మందుబాబులు వేసిన ఒక మాస్టర్ ప్లాన్ డైరెక్టుగా పోలీసులకే దొరికిపోయింది. పోలీసులు ఎక్కడెక్కడ చెకింగ్ చేస్తున్నారో ముందే సమాచారం తెలుసుకునేందుకు వారు ఏకంగా ఒక వాట్సాప్ గ్రూప్‌ను క్రియేట్ చేశారు. అయితే, ఆ గ్రూప్‌లోకి నేరుగా ట్రాఫిక్ ఎసఐ ఎంట్రీ ఇవ్వడంతో మందుబాబుల గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి. గోదావరిఖని ప్రాంతంలో కొంతమంది మందుబాబులు కలిసి 'పోలీస్ మామల స్క్వాడ' పేరుతో ఒక వాట్సాప్ గ్రూప్‌ను ప్రారంభించారు. కేవలం ఇద్దరితో మొదలైన ఈ గ్రూప్, చూస్తూనే వేల మంది సభ్యులకు చేరుకుంది. ఈ గ్రూప్ ప్రధాన ఉద్దేశ్యం ఏమిటంటే.. పట్టణంలో ఎక్కడైనా పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేస్తుంటే, వెంటనే ఆ లొకేషన్ వివరాలను గ్రూప్‌లో షేర్ చేయడం. దీనివల్ల మందుబాబులు ఆ మార్గాల్లో వెళ్లకుండా ప్రత్యామ్నాయ దారులను వెతుక్కుని పోలీసుల కళ్లు గప్పేవారు. ఇటీవల వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఒక వ్యక్తి పోలీసులకు పట్టుబడ్డాడు. అతని సెల్ ఫోన్ తనిఖీ చేయగా ఈ వింత వాట్సాప్ గ్రూప్ వ్యవహారం బయటపడింది. ఆ గ్రూప్‌లోని మెసేజ్‌లను చూసిన స్థానిక ట్రాఫిక్ ఎసఐ, వెంటనే అందులో ఒక సెల్ఫీ వీడియోను పోస్ట్ చేశారు. 'అరేయ్ మామ.. నేను ట్రాఫిక్ ఎసఐని రా మామ.. నా మీదే గ్రూప్ పెడతారా?' అంటూ గట్టి వార్నింగ్ ఇచ్చారు. 'నేను గోదావరిఖని మున్సిపల్ చౌరస్తాలో చెకింగ్ చేస్తున్నాను, దమ్ముంటే రండిరా మామ చూసుకుందాం' అని సవాల్ విసిరారు.ఆ వీడియోను చూసిన మందుబాబులు ఒక్కసారిగా హడలిపోయారు. వెంటనే గ్రూప్ నుండి లెఫ్ట్ అవ్వడం ప్రారంభించారు. అయితే ఎసఐ మాత్రం తగ్గేదేలే అన్నట్లుగా.. 'ఎవరూ వెళ్ళిపోకండి, మీ అందరి నెంబర్లు సేవ్ చేసుకున్నాను, ఫోటోలు కూడా తీశాను. మీ అందరికీ త్వరలోనే ఒక స్పెషల్ అవేర్నెస్ ప్రోగ్రామ్ పెడతాను, అందరూ రండి' అని అదిరిపోయే కౌంటర్ ఇచ్చారు. మందుబాబుల 'స్మార్ట్ ప్లాన' పోలీసుల చేతికి చిక్కడంతో ఇప్పుడు గోదావరిఖనిలో ఈ వార్త చర్చనీయాంశంగా మారింది. పోలీసులు సాంకేతికతను వాడుకుని మరీ మందుబాబుల ఆట కట్టించడంతో, ఇప్పుడు ఆ గ్రూప్‌లో ఉన్న సభ్యులంతా పోలీసులకు ఎక్కడ దొరికిపోతామో అని బిక్కుబిక్కుమంటున్నారు.

# రాష్ట్ర సంపద కొల్లగొడుతున్న రేవంత్



**హైదరాబాద్, ఏప్రిల్ 3:**

మండిపడ్డారు. ఆరు గ్యారెంటీలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ సహా పలు అంశాలపై సీఎంకు ప్రశ్నలు సంధించారు. ఎన్నికల వేళ ఆరు గ్యారంటీలు 66 హామీల పేరుతో ప్రజలను ఆయన మోసం చేశారని ఈటల ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజానీకం గంపెడు ఆశలతో కాంగ్రెస్‌కు అధికారం కట్టబెడితే చట్ట సభల్లో ప్రజా సమస్యలు చర్చకు రాకుండా వ్యక్తిగత దూషణలతో కాలం వృథా చేశారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర ఏళ్లలో రూ.600 కోట్లు మాత్రమే విడుదల చేసిందని ధ్వజమెత్తారు. పేద విద్యార్థుల జీవితాలతో రేవంత్ రెడ్డి సర్కార్ చెలగాటం ఆడుతోందని విమర్శించారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల అమలు ఎలా సాధ్యమవుతుందని ఎన్నికల వేళ అడిగినప్పుడు తాను చేసి చూపిస్తానని ప్రగల్భాలు పలికారని చెప్పారు. ఇప్పుడు హామీలు అమలు చేయకుండానే చేసినట్లు చెప్పుకుంటున్నారని విమర్శించారు. వేల కోట్ల విలువ చేసే భూములను ప్రైవేట్ వ్యక్తులతో కలిసి సీఎం రేవంత్ అమ్ముకుంటున్నారంటూ ఎంపీ ఈటల సంచలన ఆరోపణలు చేశారు.



సంపాదకీయం

# గ్రామాల అభివృద్ధికి దృష్టి సారించాలి!

రైజింగ్ తెలంగాణ, ట్రీ మిలియన్ ఎకానమీ...ఇవన్నీ వినడానికి బాగానే ఉన్నా..ఆచరణలో పట్టుదల ముఖ్యం. ఎపిలో స్వర్ణగ్రామం, స్వర్ వార్డులు అంటూ కొత్త పేర్లతో ఊదరగొడుతున్నారు. గ్రామాలు లేకుండా అభివృద్ధి సాధ్యం కాదు. ఎంతసేపు పల్లెలను విస్మరించి, పట్టణాలకే పెద్దపీట వేయడం సరికాదు. గ్రామాల అవసరాలను గుర్తించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. నిరంతరంగా ప్రభుత్వంపై ఆధారపడే దుస్థితి నుంచి తప్పించాలి. ఫ్యూచర్ సిటీ, దేశ పురోభివృద్ధి, ఆర్థికంగా బలోపేతంలో పదిశాతం భాగస్వామ్యం అవుతామంటున్న సిఎం రేవంత్ రెడ్డి, గ్రామాలను విస్మరిస్తే అనుకున్న ఫలితాలను సాధించలేరు. గ్రామాలను బలోపేతం చేస్తే పట్టణాలపై ఒత్తిడి తగ్గగలదు. గ్రామాల్లో విద్య,వైద్యం, పారిశుధ్యం, పచ్చదనం వంటివన్నీ ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. గత రెండేళ్లుగా గ్రామాలు కునారిల్లాయి. కనీస వసతులు లేవు. గ్రామాల్లో అత్యధిక శాతం అధికార కాంగ్రెస్ ఆధిపత్యంలోనే ఉన్నాయి. రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి విషయంలో అంతా కలసి రావాలి. గ్రామాలను బలోపేతం చేస్తేనే, గ్రామాల ఆర్థిక వ్యవస్థలు బలపడితేనే రాష్ట్రం, తద్వారా దేశం అభివృద్ధి చెందగలదు. అందువల్ల ఇప్పటి నుంచే గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రచించాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా ఆలోచన చేయాలి. గ్రామాల్లో ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ పరిష్కరించలేనివేమీ కాదు. అందువల్ల వెంటనే ఇందుకు కార్యాచరణ చేయాలి. సాగునీరు, తాగునీరు, విద్యుత్ సరఫరా, పారిశుద్యం వట్టి సమస్యలపై ఇరు రాష్ట్రాల సిఎంలు శ్రమించాలి. ఉచిత పథకాలు పెరిగినా కొద్దీ గ్రామాల్లో కూలీల కొరత ఏర్పడుతోంది. పనిచేసే కూలీలు దొరక్క రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. అన్నీ ప్రభుత్వం చేస్తుందనే ధోరణి నుంచి ప్రజలు బయపటడేలా చేయాలి. నా గ్రామాన్ని నేనే కాపాడుకోవాలన్న నినాదంతో ముందుకు సాగాలి. సర్పంచ్‌లను అందుకు భాగస్వాములను చేయాలి. అనవసర పథకాలకు వేలకోట్లు తగలేసే బదులు గ్రామాలను అభివృద్ధి చేసే కార్యాచరణకు నిధులు వెచ్చించాలి. ప్రభుత్వంపై ఆశతో ప్రజలు ఉన్నారని గుర్తించాలి. ఏదో చేస్తారన్న నమ్మకం ఉంది. ఇందిరమ్మ ఇళ్లు కావచ్చు, ఇతర అభివృద్ధికావచ్చు గ్రమాలను దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగాలి. ప్రపంచ చిత్రపటంలో తెలంగాణను ముందువరసలో నిలబెడతామంటున్న ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు గ్రామాలను విస్మరిస్తే ముందుకు సాగలేరు. ప్రధానంగా తాగునీటి సమస్య, వైద్యరంగాలను, విద్యారంగాన్ని బలోపేతం చేయాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యచరణ ఉంటే నిరుద్యోగిత కూడా తగ్గుతుంది. వ్యయసాయాధిరత చిన్న పరిశ్రమలకు ఊతం ఇచ్చే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రపంచంలో తెలంగాణకు ముఖ్యంగా రాజధాని హైదరాబాద్‌కు అత్యధిక ప్రాధాన్యతను కలిగి ఉన్నది. చారిత్రకంగా, భౌగోళికంగా,ఆర్థికంగా దేశ అభివృద్ధిలో తెలంగాణ అత్యంత కీలక పాత్రను పోషిస్తున్నది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ అబివృద్ధి ఆధునిక, హైటెక్ రాజధానిగా అభివృద్ధి చెందింది. దేశంలో ప్రధాన మెట్రో సిటీలుగా ప్రసిద్ధి చెందిన ఢిల్లీ, చెన్నై, ముంబయ్, కలకత్తాల కంటే అనువైన వాతావరణ పరిస్థితులు హైదరాబాద్‌లో ఉన్నాయి. హైదరాబాద్ చుట్టూ తెలంగాన అభివృద్ధి చెందడానికి అనువైన వాతావరణం ఉంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తే రాజధానులపై ఒత్తిడి తగ్గుతంది. ప్రధానంగా వ్యవసాయాధారిత పరిశ్రమలతో యువతను గ్రామాలకు మళ్లించాలి. దాంతో ఆర్థికంగా ఎదుగుదలతో పాటు గ్రామాలు పురోగమిస్తాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఉజ్వల తెలంగాణ నిర్మాణానికి పూనుకుంటే అది దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది. 2047 నాటి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిర్మించటం విజన్ డాక్యుమెంట్ లక్ష్యం కనుక, మనం వ్యవసాయరంగంలో అగ్రభాగాన ఉన్నాం కనుక వ్యవసాయోత్పత్తులు, అనుబంధ రంగాలను బలోపేతం చేసుకుంటూ పోతే, ఆర్థికంగా ఎదగడానికి దోహదపడగలదు. దీనికోసం ప్రధానంగా సేవలు, పారిశ్రామిక రంగంపై దృష్టి కేంద్రీకరించాలి. మద్దతుగా వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించాలి. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని అభివృద్ధికి దోహదపడేలా చేయాలి. అప్పుడే తెలంగాన కల సాకారం కాగలదు. గతంలో లాగా చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకునే దుస్థితి రాకుండా చూసుకోవాలి. వ్యవసాయ పంటల కొనుగోళ్లను సజావుగా సాగేలా చూడాలి. పంటల విధానంలో మార్పులు రావాలి. ఇవన్నీ జరిగితేనే అనుకున్న అభివృద్ధి సృాధ్యం కాగలదు.




# భారీ ఉగ్రకుట్ర భగ్నం

నలుగురు ఉగ్రవాదుల అరెస్టు..









**ఢిల్లీ:** దేశంలో భారీ పేలుళ్ల ఉగ్రకుట్రను ఉత్తర్ ప్రదేశ్ పోలీసులు భగ్నం చేశారు. పేలుళ్లకు ప్రణాళికలు రచించిన నలుగురిని ఉత్తర ప్రదేశ్ ఉగ్రవాద నిరోధక దళం(ఏటీఎస్) అరెస్టు చేసింది. నిందితులకు పాక్ ఉగ్ర సంస్థలతో సంబంధాలు ఉన్నట్లు విచారణలో తేలింది. నలుగురు నిందితులను సాకిబ్ అలియాస్ డెవిల్, వికాస్ గెహ్లావత్ అలియాస్ రౌనక్, లోకేశ్ అలియాస్ పాప్లా పండిట్ అలియాస్ బాబు అలియాస్ సంజు, అర్బాబ్‌గా గుర్తించారు. పాకిస్థాన్ హ్యాండ్లర్ల ఆదేశాల మేరకు వీరంతా పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వీరంతా దేశవ్యాప్తంగా పేలుళ్లకు ప్లాన్ చేసినట్లు పోలీసులు తెలిపారు. నలుగురు నిందితులు టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా పాకిస్థాన్ తీవ్రవాద గ్రూపులతో సంబంధాలు కలిగి ఉన్నట్లు విచారణలో ఏటీఎస్ పోలీసులు గుర్తించారు. ప్రధాన నిందితుడు మీరట్‌కు చెందిన సాకిబ్ అలియాస్ డెవిల్ అని తెలిపారు. మిగిలిన ముగ్గురితో కలిసి దేశంలో అతను పేలుళ్లకు ప్లాన్ చేసినట్లు వెల్లడించారు. ఏప్రిల్ 2న లక్నో రైల్వేస్టేషన్ వద్ద పేలుడుకు కుట్ర పన్నుతుండగా పక్కా సమాచారంతో ఘటనా స్థలానికి వెళ్లి వారిని అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరిపై బీఎన్ఎస్, ఉపా చట్టాల కింద కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. నిందితుల నుంచి పేలుడు పదార్థాలు, ఏడు స్మార్ట్ ఫోన్లు, 24 కరపత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ నిందితులు కొన్ని ప్రదేశాల్లో చిన్నపాటి పేలుళ్లకు పాల్పడ్డారని.. దాన్ని వీడియో తీసి ఉగ్రసంస్థలకు పంపారని పోలీసులు తెలిపారు. దాని ద్వారా ఉగ్రసంస్థల నుంచి నిధులు సేకరించారన్నారు. వీరంతా సోషల్ మీడియాను ఉపయోగించి యువతను తీవ్రవాదం వైపు ఆకర్షించే ప్రయత్నం చేశారన్నారు. రైల్వే సిగ్నల్స్, గ్యాస్ సిలిండర్ల ట్రక్కులు, ప్రభుత్వ కీలక ఆస్తులే లక్ష్యంగా దాడికి ప్లాన్ చేసుకున్నట్లు పేర్కొన్నారు. అలాగే వీరంతా రాజకీయ ప్రముఖుల ఇళ్లు, ప్రముఖ సంస్థల వద్ద రెక్కీ నిర్వహించారని.. ఆ సమాచారాన్ని పాకిస్థానీ హ్యాండ్లర్లకు పంపారని తెలిపారు. ఘజియాబాద్, అలీగఢ్, లక్నోతోపాటు ప్రముఖ ప్రదేశాల్లో వీరంతా సర్వే చేశారని పోలీసులు పేర్కొన్నారు.

# కేరళలో ఎల్‌డీఎఫ్‌కు ఉద్వాసన

- బీజేపీ విజయం ఖాయం
- దక్షిణాది రాష్ట్రాల సీట్ల తగ్గింపుపై జరుగుతున్న ప్రచారంలో నిజం లేదు
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



**తిరువనంతపురం:** కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ (ఎన్డీఏ) అధికారంలోకి వస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఎల్డీఎఫ్ ఉద్వాసనకు కౌంట్‌డౌన్ మొదలైందని చెప్పారు. తిరువళ్ల మున్సిపాలిటీలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ మాట్లాడుతూ, కేరళ అభివృద్ధిపై కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమి ఎన్నడూ దృష్టి పెట్టలేదని, 2004-2014 మధ్య కేరళ అభివృద్ధికి అప్పటి కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం కేటాయించిన మొత్తం కంటే తమ ప్రభుత్వం ఎక్కువ కేటాయించిందని చెప్పారు. జనాభా నియంత్రణతో దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభ స్థానాలు కోల్పోతాయంటూ చేస్తున్న వాదనల్లో కూడా నిజం లేదని స్పష్టం చేశారు. 'ఇంతకుముందు కూడా ఇక్కడకు వచ్చాను. కానీ ఈసారి అన్నివైపుల నుంచి మార్పు కోరుతున్న బలమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. కేరళలో అతిపెద్ద మార్పు రాబోతోంది. తొలిసారి బీజేపీ-ఎన్డీయే ప్రభుత్వం కేరళలో అధికారంలోకి రాబోతోంది' అని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఎల్డీఎఫ్-యూడీఎఫ్ ప్రభుత్వాలు ఎప్పుడూ ఈ ప్రాంతం గురించి పట్టించుకోలేదని, రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని, చాలా ఏళ్లుగా ఒక్క ప్రధాన బ్రిడ్జి కూడా నిర్మించ లేదని, మెడికల్ కాలేజీ పరిస్థితి దయనీయంగా ఉందని విమర్శించారు. కనీస మౌలిక సదుపాయాలు లేకుండా జీవన ప్రమాణాలు ఏ స్థాయిలో ఉంటాయనేది ఎవరైనా ఊహించవచ్చని అన్నారు.

### మోదీ గ్యారెంటీ..

ఎన్డీయే విధానాలతో ప్రతి ఒక్క వర్గానికి, ముఖ్యంగా మహిళలు ఎంతో లబ్ధి పొందుతున్నారని ప్రధాని అన్నారు. వలస కార్మికులకు ఉద్యోగాలు కల్పన కేరళలో అతిపెద్ద సమస్యగా ఉందని, బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని సమస్యలను పరిష్కరిస్తామని, ఇది మోదీ ఇచ్చే హామీ అని ప్రధాని భరోసా ఇచ్చారు. ఈశాన్య రాష్ట్రాలు, గోవా తరహాలోనే కేరళను అభివృద్ధి చేస్తామని అన్నారు. సబరి రైల్వే ప్రాజెక్టు నిలిచిపోవడానికి ఎల్‌డీఎఫ్ కారణమని విమర్శించారు. బీజేపీ డబుల్ ఇంజన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని అడ్డంకులూ తొలగిపోతాయని భరోసా ఇచ్చారు. కాగా, కేరళ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 9న ఒకే విడతలో జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

## బావిలోకి దూసుకెళ్లిన కారు

## ఒకే కుటుంబానికి చెందిన 9మంది మృతి



**ముంబై, ఏప్రిల్ 4:** మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న బావిలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో కారులో ఉన్న 9 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వారంతా ఒకే కుటుంబానికి చెందిన వారని మృతుల బంధువులు తెలిపారు. నాసిక్ జిల్లా డిండోరీ తాలూకాలో ఈ ప్రమాదం జరిగింది. శివాజీ నగర్‌లో ఓ శుభకార్యానికి హాజరై తిరిగి తమ స్వగ్రామానికి వెళ్తుండగా వారిని మృత్యువు కబలించింది. వివరాల్లోకి వెళ్తే.. నాసిక్ జిల్లాలోని డిండోరీ ప్రాంతానికి చెందిన సునీల్ దత్తాత్రేయ దర్గుడే (34).. తన భార్య రేష్మా దర్గుడే (30), కుమార్తె రాఖీ అలియాస్ గుణవతి దర్గుడే, వదిన ఆశా దర్గుడే (32), ఆమె కుమారుడు శ్రేయాస్ దర్గుడే, కుమార్తె శ్రిష్టి దర్గుడేతో కలిసి కారులో శివాజీనగర్‌లో శుక్రవారం రాత్రి జరిగిన ఓ ఫంక్షన్‌కు వెళ్లారు. వేసవి సెలవులు కావడంతో.. ఫంక్షన్ అనంతరం రేష్మా దర్గుడే మేనకోడళ్లు మాధురి, శ్రావణి.. అశా దర్గుడే మేన కోడలు సమృద్ధి కూడా వారితో ఇండోర్ గ్రామానికి బయలుదేరారు. తిరుగు ప్రయాణంలో డిండోరీ తాలూకా కేంద్రంలో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న ఓ బావిలోకి దూసుకెళ్లింది. అది గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు.

# ట్రంప్ నియంత్రణలో మోదీ

- ఆయన నియంత్రణలో పినరయి
- రాహుల్ గాంధీ విసుర్లు



**ఇడుక్కి:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి విమర్శలు గుప్పించారు. నరేంద్ర మోదీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నియంత్రణలో ఉన్నారని, అత్యంత అవమైనకరమైన విషయం ఏమిటంటే ట్రంప్‌ను 'సర్' అని ఆయన పిలుస్తారని చెప్పారు. మోదీ ఇంకా బ్రిటిష్ కాలంలో ఉన్నానని అనుకుంటున్నారని విమర్శించారు. మోదీని ట్రంప్ నియంత్రిస్తున్నట్టే పినరయి విజయన్‌ను మోదీ నియంత్రిస్తున్నారని అన్నారు. కేరళంలోని ఇడుక్కిలో శనివారం జరిగిన ఎన్నికల ప్రచారసభలో రాహుల్ మాట్లాడుతూ, బీజేపీతో లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ కుమ్మక్కయిందని ఆరోపించారు. 'బీజేపీ, ఆర్ఎస్ఎస్, లెఫ్ట్ ఫ్రంట్ మధ్య సంబంధాలను ఇవాళ ప్రతి ఒక్కరూ చూడొచ్చు. లెఫ్ట్ ఫ్రంట్‌లో సిద్ధాంతాల కోసం ఎళ్లతరబడి పనిచేసిన అవకాశవాదులు కాని కొందరు ఇప్పుడు తమను పార్టీ వంచించిందని ఆవేదన చెందుతున్నారు' అని రాహుల్ తెలిపారు. బీజేపీ-ఆర్ఎస్ఎస్‌తో కుమ్మక్కయినందునే ఎల్‌డీఎఫ్ తన వామపక్ష భావజాలాన్ని కోల్పోయిందన్నారు. కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ ఎప్పుడూ సైద్ధాంతిక ప్రత్యర్థిగా ఎల్‌డీఎఫ్‌తో పోరాడేదని, ఇప్పుడు ఎల్డీఎఫ్ మారిపోయిందని, ఎల్‌డీఎఫ్‌లో 'లెఫ్ట్' అనేదే లేదని, ఎన్నికల తర్వాత అందులో ఏదీ మిగలదని అన్నారు. కేరళలోని ప్రభుత్వాన్ని ఒక చీకటి శక్తి ప్రభావితం చేస్తోందని, అది రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ ప్రజలపై దాడి చేస్తోందని పరోక్షంగా బీజేపీ-ఆర్ఎస్ఎస్‌పై రాహుల్ విమర్శలు గుప్పించారు. ప్రధానమంత్రి మోదీ ఏ రాష్ట్రానికి వెళ్లిగా మతం, ఆలయాలు గురించి మాట్లాడతారని, కేరళ అంశాల విషయానికి వచ్చేసరికి మాత్రం పెదవి విప్పరని శబరిమల బంగారం కేసును ప్రస్తావిస్తూ అన్నారు. ఎల్‌డీఎఫ్‌కు హెల్ప్ చేయాలని ఆయన అనుకోవడమే అందుకు కారణమని వివరించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌తో పోరాడుతున్నందున తనపై చాలా కేసులు పెట్టారని, ఇంటరాగేట్ చేశారని, అయినా కూడా తాను వెనుదీయలేదని చెప్పారు. మోదీ ప్రతిరోజూ తనపై విమర్శల దాడి చేస్తారని, కానీ కేరళ సీఎం గురించి కానీ, ఆయన కుటుంబం గురించి కానీ ఒక్క మాట మాట్లాడరని అన్నారు. జాతీయ అంశాలపై మోదీని ఎల్డీఎఫ్ ఎప్పుడూ సవాలు చేయకపోవడమే ఇందుకు కారణమని అన్నారు. ఏప్రిల్ 9న కేరళ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# హర్మూజ్ దాటిన 'గ్రీన్ శాన్వీ'.. : స్పందించిన ఇరాన్

**ఢిల్లీ:** గల్ఫ్ నుంచి ఎల్పీజీ లోడ్‌తో భారత్‌కు బయల్దేరిన మరో నౌక 'గ్రీన్ శాన్వీ'.. హర్మూజ్ జలసంధిని సురక్షితంగా దాటింది. మరికొన్ని రోజుల్లో ఇక్కడికి చేరుకోనుంది. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ గుజరాత్ మంత్రి హర్ష్ సంఘ్వీ 'ఎక్స్' వేదికగా ఓ పోస్టు పెట్టారు. దీనిపై ముంబయిలోని ఇరాన్ కాన్సులేట్ జనరల్ స్పందించింది. భారత్‌తో స్నేహ సంబంధాలను మరింత బలోపేతం చేసుకునే విషయానికి కట్టుబడి ఉన్నట్లు పేర్కొంది. "ఎల్పీజీ నౌక 'గ్రీన్ శాన్వీ' విజయవంతంగా హర్మూజ్ జలసంధిని దాటింది. భారత దౌత్యానికి ఇది మరో విజయం" అని గుజరాత్ మంత్రి హర్ష్ సంఘ్వీ పోస్టు చేశారు. దీనిపై ముంబయిలోని ఇరాన్ కాన్సులేట్ జనరల్ స్పందిస్తూ.. "శతాబ్దాల క్రితం మా ప్రాంతం నుంచి వచ్చిన వారికి భారత్, ముఖ్యంగా గుజరాత్.. సాదరంగా స్వాగతం పలికాయి. మా చరిత్రలో ఇవి విశిష్ట స్థానాన్ని కలిగి ఉన్నాయి. ఈ సుదీర్ఘ నాగరిక అనుబంధాన్ని పునాదిగా చేసుకుని.. స్నేహం, సహకార సంబంధాలను మరింత బలోపేతం చేసుకునే విషయానికి కట్టుబడి ఉన్నాం" అని తెలిపింది. 'గ్రీన్ శాన్వీ' సహా ఇప్పటివరకు భారత్ జెండాతో కూడిన ఎనిమిది ఇంధన నౌకలు హర్మూజ్ జలసంధిని దాటాయి. ఇంకా 15కుపైగా నౌకలు ఆ ప్రాంతంలో చిక్కుకుపోయాయి. ప్రస్తుతానికి భారత జెండా కలిగిన నౌకలను స్వదేశానికి తీసుకురావడానికే ప్రాధాన్యం



ఇస్తున్నట్లు ఓడరేవులు, నౌకా రవాణా, జలమార్గాల శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ కుమార్ సిన్హా ఇటీవల మీడియాతో మాట్లాడుతూ చెప్పారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు



**రామారెడ్డి రాజముద్ర న్యూస్:** రామారెడ్డి మండలం పోసానిపేట గ్రామంలో బీరప్ప కళ్యాణ మహోత్సవం పండుగ సందర్భంగా మొదటి రోజు శుక్రవారం నాడు పోచమ్మ బోనాలు ఘనంగా తీశారు, వివిధ గుడిల వద్దకు బోనాలు సమర్పించారు ఈ కార్యక్రమంలో కురుమ కుల సంఘ సభ్యులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు.

## తాళం వేసిన ఇంటిలో దొంగతనం



**రామారెడ్డి రాజముద్ర న్యూస్:** రామారెడ్డి మండలం మద్దికుంట గ్రామంలో ఓరుగంటి రాజు సన్నాఫ్ బాలయ్య వయసు 40 సంవత్సరాలు వృత్తి ఆర్టిజీఎస్ ఉదయం తన విధులకు వెళ్ళగా వారి కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి ఉగ్ర మైసమ్మ గుడికి వెళ్లి తిరిగి సాయంత్రం 6 గంటలకు ఇంటికి వచ్చి చూడగా ఇంటికి వేసిన తాళం లేదు, ఇంటి లోపలికి వెళ్లి చూడగా ఇంటి బీరువా లాకర్ పగలగొట్టి అందులో గల మూడున్నర తులాల బంగారం, వెండి 15 తులాల వెండి మరియు మరికొంత నగదు ఎవరో గుర్తుతెలియని దొంగలు దొంగలించకపోయినారు ఇట్టి విషయంపై ఫిర్యాదు రాగా ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కృష్ణవేణి హై స్కూల్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే, స్పోర్ట్స్ & కల్చరల్ మీట్

**విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసానికి నాంది..**



**రాజముద్ర న్యూస్, మంథని, ఏప్రిల్ 03:** మంథని పట్టణంలోని కృష్ణవేణి హై స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను పాఠశాల ప్రిన్సిపల్ అరిసె శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిన్నారులు తమ ప్రాథమిక విద్యను పూర్తి చేసి ఉన్నత విద్య దిశగా అడుగులు వేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య అనేది వ్యక్తిత్వ వికాసానికి పునాది అని, ప్రాథమిక దశలోనే విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, లక్ష్యసాధన వంటి విలువలను పెంపొందించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. గ్రాడ్యుయేషన్ డే వంటి వేడుకలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపడంతో పాటు భవిష్యత్ లక్ష్యాల వైపు దృష్టి సారించేందుకు ప్రేరణనిస్తాయని తెలిపారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు జాఫర్ హుస్సేన్, సుదర్శన్ రెడ్డి, నరేష్ లు , ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మంథని లో ఘనంగా ఛత్రపతి శివాజీ మహరాజ్ వర్ధంతి



**రాజముద్ర న్యూస్,మంథని ఏప్రిల్ 03 :**మంథని లో ఛత్రపతి శివాజీ మహరాజ్ వర్ధంతిని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు, బ్రిడ్జి వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఏగోళం శంకర్ గౌడ్ మాట్లాడుతూ మరాఠా సామ్రాజ్య స్థాపకుడు, పరాక్రమ వంతుడైన ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి ప్రతి సంవత్సరం ఏప్రిల్ 3న జరుపుకుంటారనీ ఆయన 17వ శతాబ్దపు గొప్ప హిందూ యోధుడు, శివాజీ జయంతి (ఫిబ్రవరి 19) మరియు వర్ధంతి సందర్భంగా దేశవ్యాప్తంగా, ముఖ్యంగా మహారాష్ట్రలో ఆయన వారసత్వాన్ని, ప్రజల పట్ల ఆయన నిబద్ధతను స్మరించుకుంటూ నివాళులర్పిస్తారనీ హిందూ ధర్మ పరిరక్షణ, స్వరాజ్య స్థాపన, మరియు అద్భుతమైన పరిపాలనా దక్షతకు శివాజీ ప్రతీక.నివాళిఅని అన్నారు: ఈ రోజున ఊరేగింపులు, సాంస్కృతిక కార్యక్రమాలు, మరియు ప్రసంగాల ద్వారా ఆయన ధైర్యసాహసాలను, గెరిల్లా యుద్ధ తంత్రాలను (గనిమి కవా) ప్రజలు స్మరించుకుంటారనీ 17వ శతాబ్దంలో మొఘల్ రాజవంశాన్ని ఎదిరించి, మరాఠా రాజ్యాన్ని స్థాపించిన యోధుడు గా చరిత్రలో నిలిచిపోయారనీ శివాజీ మహారాజ్ ఆశయాలను స్మరించుకుంటూ, ఆయన ధైర్య మార్గంలో నడవాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## ట్యాంక్ బండ్ పై దొడ్డి కొమురయ్య విగ్రహం పెట్టాలి

- దొడ్డి కొమురయ్య త్యాగం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది
- ప్రభుత్వ విప్,అలేర్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య
- రవీంద్రభారతిలో దొడ్డి కొమురయ్య జయంతి ఉత్సవాలు




**హైదరాబాద్, రాజముద్ర న్యూస్:** తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య త్యాగం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందని, ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలంగాణ రాష్ట్ర విప్, ఆలేర్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు.శుక్రవారం దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రవీంద్రభారతిలో దొడ్డి కొమురయ్య ఉత్సవ కమిటి చైర్మన్ జంగిటి కమలాకర్ కురుమ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రభుత్వ విప్, అలేర్ ఎమ్మెల్యే బీర అయిలయ్య కురుమ, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కురుమ, బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్,బిసి వెల్ఫేర్ కమిషనర్ బాల మాయాదేవి, క్యామ మల్లేష్ కురుమలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ నిజాం పాలనలో రైతులు అనుభవించిన అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప యోధుడు దొడ్డి కొమురయ్య అని పేర్కొన్నారు.రైతాంగ హక్కుల కోసం ఆయన చేసిన త్యాగం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు.1946 జూలై 4న కడవెండి గ్రామంలో జరిగిన రైతాంగ పోరాటంలో పాల్గొంటూ అమరుడైన దొడ్డి కొమురయ్య త్యాగం తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది పలికిందని తెలిపారు. ఆయన చూపిన ధైర్యం, త్యాగం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా యువత దొడ్డి కొమురయ్య ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.జనగాం జిల్లా కు,వరంగల్ ఎయిర్పోర్ట్ కు దొడ్డి కొమరయ్య పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి తెలపగా సానుకూలంగా స్పందించారు. రాబోయే శతజయంతి ఉత్సవాలలో ఏర్పాటు చేసేలా ప్రయత్నిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ డాక్టర్ కంకల ఏలేందర్ కురుమ, మాజీ కార్పోరేటర్ గొపు సదానంద్ కురుమ, సభ్యులు మంగ వెంకటేష్ కురుమ, మరాటి మల్లేష్ కురుమ, డాక్టర్ బర్ల మహేందర్ కురుమ, నారి మల్లేష్ కురుమ, గొరిగె నర్సింహ్మ కురుమ, వాసురి రాము కురుమ, సానికె శశి కుమార్ కురుమ,మరాటి మత్స్యగిరి కురుమ, దయ్యాల మహేష్ కురుమ, సోమరాజు కురుమ,భాస్కర్ కురుమ,స్వామి కురుమ, రాజు కురుమ తదితరులు పాల్గొన్నారు.

## సిలువపై యేసు త్యాగం మానవత్వాన్ని మేల్కొలిపిన మహా సందేశం

**భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా సాగిన గుడ్ ఫ్రైడే సిలువ యాత్ర**





**ఖమ్మం, రాజముద్ర న్యూస్:**గుడ్ ఫ్రైడే సందర్భంగా శుక్రవారం నేలకొండపల్లి పట్టణంలోని ప్రధాన పురవీధులు భక్తి పరవశంతో మార్మోగాయి. యేసుక్రీస్తు శిలువ వేయబడిన దుఃఖ ఘట్టాన్ని స్మరించుకుంటూ క్రైస్తవ విశ్వాసులు ఉపవాసాన్ని ఆచరిస్తూ అత్యంత భక్తి శ్రద్ధలతో సిలువ యాత్ర నిర్వహించారు. ఉదయం 9.30 నిమిషములకు పాత బస్ స్టాండ్ వద్ద గల రోమన్ క్యాతలిక్ చర్చి నుండి ప్రారంభమైన ఈ కార్యక్రమం, వీధి వీధి తిరుగుతూ సాగిన సిలువ యాత్రతో మరింత ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది. యాత్రలో పాల్గొన్న క్రైస్తవుల చేతుల్లో సిలువలను మోసుకుంటూ, యేసుక్రీస్తు అనుభవించిన బాధలను స్మరించుకుంటూ ప్రార్థనలు చేశారు. ప్రతి దశలో "ప్రభూ, మమ్మల్ని క్షమించు" అంటూ వినిపించిన ప్రార్థనలతో వాతావరణం భావోద్వేగభరితంగా మారింది. ఈ సిలువ యాత్రలో పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై తమ భక్తిని చాటుకున్నారు. సిలువ యాత్ర సాగిన మార్గమంతా స్థానికులు సిలువకు నీళ్లు ఆరబోస్తూ తమ భక్తి శ్రద్ధలను చాటుకున్నారు.

**క్రీస్తు నేర్పిన ప్రేమ, క్షమ, సేవాభావం అందరు కలిగివుండాలి : ఫాదర్ స్మిలెన్ మారియో**

యేసు క్రీస్తు మానవాళి పాప విమోచన కోసం తన ప్రాణాలను సిలువపై అర్పించాడని ఫాదర్ స్మిలెన్ మారియో విశ్వాసులకు సందేశాన్ని అందించాడు. క్రీస్తు అనుభవించిన బాధలు, అవమానాలు అన్నీ ప్రేమతో సహించి చివరి శ్వాసవరకు క్షమాభావాన్ని చూపించాడని అలాంటి క్షమాబావాన్ని ప్రతి ఒక్కరు కలిగి జీవించాలని బోధించారు. ఒక పక్క తనను చంపివేస్తున్నారని తెలిసి కూడా వారిని క్షమించుము తండ్రి అనే ఆయన సిలువపై పలికిన మాటలు అపారమైన దయకు నిదర్శనమని బావోద్వేగబరిత ప్రసంగం చేశారు. సిలువపై చేసిన ఈ త్యాగం మానవత్వానికి ప్రేమ, క్షమ, సేవ అనే మహత్తర విలువలను నేర్పించిందని వెల్లడించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మహా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఎస్ పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ జోసెఫ్, బ్రదర్ మరియకుమార్, ఉపదేశకులు సూరేపల్లి జ్ఞానరత్నం, పుష్ప, థామస్, ప్రసాద్, పుల్లారావు, నాగేశ్వరావు, బాలరాజు, మాజీ వార్డు సభ్యులు పగిడికత్తుల రాంబాబు, ఎస్సి సెల్ జిల్లా కన్వీనర్ జంగం లక్ష్మీ నారాయణ, మాల మహానాడు నాయకులు జంగం ప్రసాద్, యూనిటీ ఆఫ్ మాల జిల్లా కార్యదర్శి అవుట మధు, విచారణ సంఘ పెద్ద సిద్దెల వెంకట రత్నం, లక్ష్మి, ప్రసాద్, యువతి యువకులు విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## తెలంగాణ ఉద్యమ జ్వాల దొడ్డి కొమరయ్య: పాగర్తి సుధాకర్

**ఖమ్మం, రాజముద్ర న్యూస్:** భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ఉద్యమకారుడు దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ ఆధిపత్యానికి, అహంకారానికి, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా జరిగిన 'తెలంగాణ సాయుధ పోరాటం' మిగతా ప్రపంచ పోరాటాల కంటే భిన్నమైనది. చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది. ఈ స్ఫూర్తే నియంత పోకడలను నిలువరించడానికి అవసరమైన భావజాలాన్ని అందించింది. అన్యాయం శృతి మించితే ఆయుధాలను ఎత్తించి, ధిక్కార స్వరాలై నిలదీసేలా చేసింది. నిజాం నిరంకుశ పాలనకు, దొరల పెత్తందారీ విధానానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంతో ఈ ప్రాంతాన్ని ఆక్రమించుకోవాలనుకున్న మిలిటరీ పాలనకు ఎదురొడ్డి 4000 మంది కార్యకర్తలు అమరులైనారని అన్నారు,ఆ కోవలో అమరుడై, తెలంగాణ సాయుధ పోరాటానికి తొలి అమరత్వాన్ని ఇచ్చి స్ఫూర్తినిచ్చినవారే దొడ్డి కొమురయ్య అని అన్నారు, ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు మండల నాయకులు పుట్టా సత్యనారాయణ,సయ్యద్ మోహినుద్దీన్, కళ్యాణం నాగేశ్వరరావు, బానోతు శ్రీనివాసరావు, మూడు రమేష్ తదితరులు పాల్గొనడం జరిగింది

## నూతనంగా ఎన్నికైన అడ్వకేట్ బార్ అసోసియేషన్ సభ్యులని సన్మానించిన టీఎస్ టీఎస్ మాజీ చైర్మన్ డా. చిరుమిల్ల రాకేష్



**రాజముద్ర న్యూస్, పెద్దపల్లి, ఏప్రిల్ 03:**పెద్దపల్లి అడ్వకేట్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన అధ్యక్షులుగా పెద్దలు సీనియర్ న్యాయవాది మేకల మల్లేశంని, ప్రధాన కార్యదర్శి రచూరి శ్రీకాంత్ ని, ఉపాధ్యక్షులుగా లకిడి శ్రావణ్ ని ,కోశాధికారిగా బొంకూరి సంతోష్( బాబ్జి)ని,లైబ్రరీ సెక్రెటరీగా పుట్ట రవిని ,స్పోర్ట్స్ మరియు కల్చరల్ సెక్రటరీగా తాని నరేష్ లని శాలువా కప్పి సన్మానించి స్వీట్ తినిపించిన టిఎస్ టిఎస్ మాజీ చైర్మన్ డా. చిరుమిల్ల రాకేష్ కుమార్. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది AGP ఉప్పు రాజన్న, అడ్వకేట్ రమేష్, హనుమంతుని పేట్ సర్పంచ్ మాడగొని శ్రీనివాస్ మరియు ఉప సర్పంచ్ మేకల కుమార్ యాదవ్, ఉప్పు శివ కుమార్ తదితరులు ఉన్నారు.

# మొక్కజొన్న రైతులకు బాసట

- మద్దులపల్లి మార్కెట్‌లో కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ఖమ్మం, ఏప్రిల్ 04 రాజముద్ర న్యూస్:** రైతులు పండించిన ప్రతి గింజకూ మద్దతు ధర కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. శనివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లి మార్కెట్ లో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, మున్సిపల్ చైర్మన్ పోకబత్తిని అనితతో కలిసి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని, కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**శుభకార్యక్రమలకు హాజరు**

అలాగే కూసుమంచి మండలం లోక్య తండా గ్రామంలో జరిగిన పలు వివాహ వేడుకలకు తుంబూరు దయాకర్ రెడ్డి హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో లబ్ధిదారుడు దండి రామారావు నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమానికి దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిసిసిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**అశ్వారావుపేట మండలకేంద్రంలో నిర్వహిస్తున్న సీజన్-2 ప్రారంభం**



**అశ్వారావుపేట, ఏప్రిల్ 04 రాజముద్ర న్యూస్:** అశ్వారావుపేట మండలకేంద్రంలో డ్రైవర్స్ కాలనీ యువకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డిసిసిఎల్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్–2 ను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రారంభించారు.అనంతరం నందమూరిన గర్‌లో తాణికొండ సత్యనారాయణ అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో జూపల్లి ప్రమోద్, మిండా హరిబాబు, సూరనేని ఫణి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శలు, శాంతిర్యాలీ




**అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కుటుంబాలను ఓదార్చి శాంతి పిలుపు**

**దమ్మపేట, ఏప్రిల్ 04 రాజముద్ర న్యూస్:** అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఇటీవల మరణించిన పలువురు కుటుంబాలను దమ్మపేట మండల కేంద్రంలో పరామర్శించారు. పసుమర్తి చిన్నబాబు, అబ్దుల్ జిన్నా అమ్మ, ఎండి వలి పాషా అమ్మ, గోవిందాచారి కుమార్తెలను సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.అనంతరం పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతియుత ర్యాలీలో పాల్గొని సమాజంలో శాంతి, ఐక్యత అవసరమని, అందరూ కలిసికట్టుగా వాతావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు చిన్నశెట్టి చిట్టిబాబు, చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రన్ ఫర్ జీసస్ అశ్వారావుపేట




- క్రైస్తవ ఐక్యతలో కార్యక్రమం

**అశ్వారావుపేట, ఏప్రిల్ 04 రాజముద్ర న్యూస్:** అశ్వారావుపేట సి ఎస్ ఐ టౌన్ చర్చి ఆధ్వర్యంలో శనివారం ఉదయం రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు స్వయంగా ప్రారంభించి ప్రత్యేకంగా భాగస్వామ్యం చేశారు. క్రైస్తవ సోదరులు ఐక్యంగా పాల్గొనడం సంతోషంగా ఉందని, ప్రతి ఒక్కరు తమ మతాన్ని ప్రేమించి పరమతాన్ని గౌరవించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సి ఎస్ ఐ టౌన్ చర్చి ఫాదర్, సభ్యులు, సంఘస్తులు, మండలంలోని పాస్టర్లు, చర్చిల క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి



- లీకేజీలు, మరమ్మత్తులు వేగవంతం
- ప్రజల సహకారం ద్వారా నీటి వృథా నివారణ

**బోనకల్, ఏప్రిల్ 04 రాజముద్ర న్యూస్:** గోవిందాపురం ఎల్ గ్రామం గ్రామపంచాయతీ సర్పంచ్ మందా కరుణ శనివారం తాగునీటి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రతి వార్డుకు శుద్ధి నీరు అందేలా పంచాయతీ చర్యలు చేపట్టింది. పగిలిన పైపు లైన్లు వెంటనే మరమ్మత్తులు చేసి, లీకేజీల నివారణ పనులను వేగవంతం చేశారు.సర్పంచ్ పిలుపునిచ్చి, తాగునీటిని వృథా చేయకుండా బాధ్యతగా వినియోగించాలని సూచించారు. భవిష్యత్ తరాలకు ఈ వనరును కాపాడడానికి ప్రతి కుటుంబం భాగస్వామ్యం కావాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె మురళి, ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య, వార్డు సభ్యులు ఇరుగు రమేష్, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై ఆందోళన

**ప్రభుత్వ వివక్ష, నిర్లక్ష్యంపై హెచ్చరిక**




**ఖమ్మం, ఏప్రిల్ 04 రాజముద్ర న్యూస్:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టిడబ్ల్యుజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య ఖమ్మం జిల్లా సర్వసభ్య సమావేశంలో పాల్గొని, జర్నలిస్టులపై ప్రభుత్వ వివక్ష, నిర్లక్ష్యాన్ని తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నూతన అధ్యక్షుడిగా నానబాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా అర్వపల్లి నగేష్, కోశాధికారి గా వేములకొండ రమేష్ కుమార్, పూర్తి కమిటీ ఎన్నికలు జరిగాయని పేర్కొన్నారు. మామిడి సోమయ్య సూచించిన విధంగా, అక్రిడిటేషన్ కార్డులు, మ్యానిఫెస్టో అంశాలు, పెండింగ్ ఇళ్ళస్థల సమస్యలపై తక్షణ పరిష్కారం డిమాండ్ చేశారు.

## విశ్వశాంతి లో హిడెన్ టాలెంట్ షో

- విద్యార్థుల ప్రతిభకు వేదిక




**సత్తుపల్లి, ఏప్రిల్ 04 రాజముద్ర న్యూస్:** విద్యార్థులలో దాగిన ప్రతిభను వెలికి తీయడానికి విశ్వశాంతి విద్యాలయంలో శనివారం "హిడెన్ టాలెంట్ షో" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమలో దాగిన ప్రతిభను ప్రదర్శించారు. ఈ టాలెంట్ షోలో జానపద నృత్యం, ట్రెడిషనల్ ఫ్యాషన్ షో, గానం, నాటకం, డ్రాయింగ్, స్పోకెన్ ఇంగ్లీష్ కన్వర్జేషన్, నీతి కథలు, మిమిక్రీ , పన్నీ పోయెమ్, పేరడీ, భగవద్గీత శ్లోకాలు తదితర విభాగాలలో విద్యార్థులు తమ నైపుణ్యాలను అద్భుతంగా ప్రదర్శించారు. కొంతమంది విద్యార్థులు ఇప్పటివరకు బయటపడని తమ అంతర్గత ప్రతిభను ఈ వేదికపై ప్రదర్శించి ఆకట్టుకున్నారు.

**ప్రతిభను గుర్తించేందుకు..**

విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ..ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించడం, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, సృజనాత్మకతను అభివృద్ధి చేయడం అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో కమ్యూనికేషన్ స్కిల్స్, క్రియేటివిటీ, టీమ్ వర్క్, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు."ప్రతి విద్యార్థిలో ఒక ప్రత్యేకమైన ప్రతిభ దాగి ఉంటుంది. సరైన అవకాశాలు కల్పిస్తే వారు అద్భుతాలు చేయగలరు. ఈ హిడెన్ టాలెంట్ షో ద్వారా విద్యార్థులు తమ సామర్థ్యాన్ని గుర్తించుకుని భవిష్యత్తులో మరింత ఎదగాలని ఆశిస్తున్నాము" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు.ఈ హిడెన్ టాలెంట్ షో ఒక కొత్త దిశను చూపిన స్ఫూర్తిదాయక కార్యక్రమంగా నిలిచింది.

## క్యాంపు కార్యాలయం పై దాడి ఖండన

- గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గూండాల దాడి
- సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో జరిగిన దాడి ఆరోపణ
- ప్రజాస్వామ్యంపై దాడి, శాంతి భద్రతలపై ప్రశ్నలు



**దమ్మపేట, ఏప్రిల్ 04 రాజముద్ర న్యూస్:** ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ కు సంబంధించిన గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గూండాలు దాడి చేసిన ఘటనను బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొడ్డా రమేష్ తీవ్రంగా ఖండించారు. ఈ దాడి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతోనే జరిగిందని ఆరోపించారు.పట్టపగలు అధికార మదంతో వ్యవహరిస్తూ ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. ప్రజా ప్రతినిధుల క్యాంపు కార్యాలయాలపైనే దాడులు జరుగుతుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నాయా అన్న సందేహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు, మీడియాపై దాడులు నిత్యకృత్యంగా మారాయని విమర్శించారు.శాంతి భద్రతలను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఒకవైపు హేట్ స్పీచ్ బిల్ పేరుతో ప్రతిపక్షాల నోళ్లు మూయిస్తూ, మరోవైపు దాడులు జరుగుతుండటం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ఇతర రాష్ట్రాల్లో రాజకీయ కార్యక్రమాల్లో నిమగ్నమవుతూ పాలనను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడి చేసిన వారిని వెంటనే గుర్తించి అరెస్ట్ చేయాలని తెలంగాణ డీజీపీని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు కొనసాగితే ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజలే వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.

## గజ్వేల్ క్యాంపు కార్యాలయంపై దాడి ఖండన

- దాడులతో ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అపహాస్యం



**ఖమ్మం, ఏప్రిల్ 04 రాజముద్ర న్యూస్:** గజ్వేల్ లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై జరిగిన కాంగ్రెస్ గూండాల దాడిని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు.రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడాల్సిన ప్రభుత్వంలోని పార్టీ నేతలు రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం దాడులు చేయడం సరికాదన్నారు. ఈ తరహా దాడులు, విధ్వంసాలతో ప్రజలను ప్రతిపక్ష పార్టీలపై భయభ్రాంతులకు గురిచేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. భయపెట్టి దాడులు చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయాలన్నది కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర అని ఆరోపించారు.

### కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండించిన

- మాజీ ఎంపీ నామ



**ఖమ్మం, ఏప్రిల్ 04 రాజముద్ర న్యూస్:** గజ్వేల్‌లో ప్రధాన ప్రతిపక్ష నేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధుల కార్యాలయాలపై ఇలాంటి దాడులు జరగడం ప్రజాస్వామ్యానికి మచ్చగా నిలుస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ విభేదాలు హింసకు దారి తీయకూడదని, ఇలాంటి ఘటనలు జరగడం సరైంది కాదని, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తే, ఇక సాధారణ ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిధుల కార్యాలయాల భద్రత బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీస్తాయని, భవిష్యత్తులో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## గజ్వేల్ బిఆర్ఎస్ క్యాంపు దాడి ఖండన

- కాంగ్రెస్ గూండాల దాడి అప్రజాస్వామికం
- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి



**అశ్వారావుపేట, ఏప్రిల్ 04 రాజముద్ర న్యూస్ :** గజ్వేల్‌లో కేసీఆర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు దాడి చేయడం అప్రజాస్వామికమని అశ్వారావుపేట బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు సత్యవరుపు సంపూర్ణ తీవ్రంగా ఖండించారు. పార్టీ ప్రకటన ప్రకారం, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుండి దాడుల సంస్కృతి పెరిగింది. ప్రభుత్వ నిర్లక్ష్యం ప్రజాస్వామ్యానికి ఘాతుకరమని, బాధ్యులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. పార్టీ కార్యకర్తలు ప్రజలను భయపెట్టే కుట్రలను గట్టిగా ఎదుర్కోవాలని సూచించారు.

## క్యాంపు దాడి నిరసన

- మాజీ సీఎం కార్యాలయంపై హేయమైన దాడి

**కొత్తగూడెం, ఏప్రిల్ 04 రాజముద్ర న్యూస్:** కొత్తగూడెం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన జరిగింది. మాజీ చైర్ పర్సన్ సీతాలక్ష్మీ మాట్లాడుతూ, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, రాష్ట్ర సాధకుడు కేసీఆర్ కార్యాలయంపై దాడి చేయడం హేయమైన చర్య అని ఖండించారు.కాంగ్రెస్ గూడాలు మాత్రమే దాడికి పాల్పడటమే కాక, పోలీసులు చోద్యం చూస్తున్నారని ఆమె మండిపడ్డారు. వెంటనే దాడి చేసినవారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ఈ నిరసనలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు చింతలపూడి జగన్, చల్లి రవి, కార్తీక్, కిషోర్, రాజు, సాజిత్, ఆసిఫ్ జానీ, పులి వెంకటేష్, ప్రదీప్, ఇర్ఫాన్, గాజుల కృష్ణ, వెంకటేష్, అమన్, మద్దెల సుధీర్, పూర్ణచందర్, జనిత్, హరి, షణ్ముఖ సాయి తదితరులు పాల్గొన్నారు.




# నరాలు తెగే ఉత్కంఠ.. నెగ్గిన రాజస్థాన్!

## అహ్మదాబాద్‌లో పరుగుల వరద.. ఆఖర్లో ఆర్‌ఆర్ దే విజయం

**దంచికొట్టిన ధ్రువ్ జురెల్, జైస్వాల్**

**నాలుగు వికెట్లతో జీటీని దెబ్బకొట్టిన రవి బిష్ణోయ్**

**ఆఖరి వరకు పోరాడి ఓడిన గుజరాత్ టైటాన్స్**

**అహ్మదాబాద్ :** ఐపీఎల్ టోర్నీలో భాగంగా అహ్మదాబాద్ నరేంద్ర మోడీ స్టేడియం వేదికగా శనివారం జరిగిన మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్ పై రాజస్థాన్ రాయల్స్ అద్భుత విజయం సాధించింది. ఉత్కంఠ భరితంగా సాగిన ఈ హై స్కోరింగ్ పోరులో ఆఖరి వరకు పోరాడిన జీటీ కేవలం 6 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్ఆర్ భారీ స్కోరు సాధించగా.. లక్ష్య ఛేదనలో జీటీ తడబడింది.



### ఆకాశమే హద్దుగా ఆర్ఆర్ బ్యాటింగ్

టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 210 పరుగుల భారీ స్కోరు చేసింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ 36 బంతుల్లో 55 పరుగులతో శుభారంభం అందించగా.. ఆ తర్వాత వచ్చిన ధ్రువ్ జురెల్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కేవలం 42 బంతుల్లోనే 75 పరుగులు సాధించి జీటీ బౌలర్లకు చుక్కలు చూపించాడు. చివర్లో వైభవ్ సూర్యవంశీ 18 బంతుల్లో 31 పరుగులతో రాణించాడు. గుజరాత్ బౌలర్లలో కగిసో రబడ 2 వికెట్లు తీయగా.. అశోక్ శర్మ, రషీద్ ఖాన్ తలో వికెట్ పడగొట్టారు.

### పోరాడి ఓడిన జీటీ

211 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన గుజరాత్ టైటాన్స్ ఓపెనర్ సాయి సుదర్శన్ అద్భుతమైన ఇన్నింగ్స్ తో ఆశలు రేపాడు. 44 బంతుల్లో 73 పరుగులు చేసి ఒంటరి పోరాటం చేశాడు. అతనికి తోడుగా జోస్ బట్లర్ 14 బంతుల్లో 26 పరుగులు, రషీద్ ఖాన్ 16 బంతుల్లో 24 పరుగులతో రాణించినా లాభం దక్కలేదు. మిగతా బ్యాటర్లు విఫలం కావడంతో నిర్ణీత 20 ఓవర్లలో జీటీ 8 వికెట్లు కోల్పోయి 204 పరుగులకే పరిమితమైంది.

### బిష్ణోయ్ స్పిన్ ఉచ్చు

ఆర్ఆర్ బౌలర్లలో స్పిన్నర్ రవి బిష్ణోయ్ అద్భుత ప్రదర్శన చేశాడు. కీలక సమయంలో వికెట్లు పడగొట్టి గుజరాత్ బ్యాటింగ్ లైనప్ ను దెబ్బతీశాడు. తన 4 ఓవర్ల కోటాలో 41 పరుగులిచ్చి ఏకంగా 4 వికెట్లు పడగొట్టి ఆర్ఆర్ విజయానికి బాటలు వేశాడు. తుషార్ దేశ్ పాండే, రియాన్ పరాగ్ చెరో వికెట్ తీసి అతనికి చక్కని సహకారం అందించారు. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమష్టిగా రాణించిన రాజస్థాన్ రాయల్స్ సూపర్ విక్టరీని తమ ఖాతాలో వేసుకుంది.

# సెమీస్‌కు నిఖత్..

## భారత్‌కు మూడు పతకాలు ఖాయం

### ప్రియా, ప్రీతి జోరు

**ఉలన్‌బాతర్ :** ఆసియా బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో భారత బాక్సర్లు అదరగొడుతున్నారు. టోర్నీ ఐదో రోజు తెలంగాణ బాక్సర్ నిఖత్ జరీన్‌తో పాటు ప్రియా, ప్రీతి పవార్ సైతం సెమీస్‌కు చేరి దేశానికి మూడు పతకాలు ఖాయం చేశారు. మహిళల 51 కిలోల క్యాటగిరీ క్వార్టర్ బౌట్‌లో ఆదినుంచే పూర్తి నియంత్రణతో ఆడిన నిఖత్.. రిఫరీ స్టాప్ కాంటెస్ట్ (ఆర్ఎఫ్‌సీ)తో ఫిలిప్పీన్స్‌కు చెందిన జియాన్ బగుహిన్‌ను ఓడించి సెమీస్ చేరింది. సెమీస్‌లో ఈ తెలంగాణ అమ్మాయి.. 2024 ఒలింపిక్స్ గోల్డ్ మెడలిస్ట్ అయిన వు యు (చైనా)తో అమీతుమీ తేల్చుకోనుంది. మహిళల 60 కిలోల విభాగంలో ప్రియ.. 4-1తో చెంగ్యు యాంగ్ (చైనా)ను చిత్తుచేసింది. ఫైనల్ బెర్తు కోసం ఆమె సెమీస్‌లో నమున్ మొంఖొర్ (మంగోలియా)తో తలపడుతుంది. 54 కేజీల క్యాటగిరీలో వరల్డ్ బాక్సింగ్ కప్ స్వర్ణ విజేత ప్రీతి.. 5-0తో మంగున్ సెత్సెగ్ (మంగోలియా)ను మట్టికరిపించి సెమీస్‌కు అర్హత సాధించింది.



# రిజ్వీ రాంపేజ్.. ముంబై పల్టీ!



## ఢిల్లీ క్యాపిటల్స్ ఆరు వికెట్ల ఘన విజయం

**51 బంతుల్లో 90 పరుగులతో చెలరేగిన సమీర్ రిజ్వీ**

**వృథా అయిన సూర్యకుమార్, రోహిత్ శర్మ పోరాటం**

**సొంత గడ్డపై సత్తా చాటిన ఢిల్లీ బౌలర్లు, బ్యాటర్లు**

**ఢిల్లీ, ఏప్రిల్ 4:** ఐపీఎల్ టోర్నీలో భాగంగా శనివారం అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ అద్భుత విజయం సాధించింది. ముంబై ఇండియన్స్ తో జరిగిన పోరులో ఆరు వికెట్ల తేడాతో గెలుపొందింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 162 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో ఢిల్లీ బ్యాటర్ సమీర్ రిజ్వీ ఆకాశమే హద్దుగా చెలరేగడంతో ఆ జట్టు కేవలం 18.1 ఓవర్లలోనే నాలుగు వికెట్లు కోల్పోయి 164 పరుగులు చేసి లక్ష్యాన్ని ముద్దాడింది. మరో 11 బంతులు మిగిలి ఉండగానే ఢిల్లీ ఘన విజయాన్ని సొంతం చేసుకుంది.




### సూర్యకుమార్ హాఫ్ సెంచరీ

అంతకుముందు టాస్ గెలిచిన ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ బౌలింగ్ ఎంచుకున్నాడు. బ్యాటింగ్ కు దిగిన ముంబై ఇండియన్స్ కు శుభారంభం దక్కింది. స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ 36 బంతుల్లో 51 పరుగులతో అదరగొట్టాడు. మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ 26 బంతుల్లో 35 పరుగులతో రాణించాడు. యువ ఆటగాడు నమన్ ధీర్ 21 బంతుల్లో 28 పరుగులు సాధించాడు. మిగతా బ్యాటర్లు పెద్దగా రాణించకపోవడంతో ముంబై 162 పరుగులకే పరిమితమైంది. ఢిల్లీ బౌలర్లలో ముకేశ్ కుమార్ మూడు ఓవర్లలో 26 పరుగులిచ్చి రెండు వికెట్లు తీశాడు. అక్షర్ పటేల్ నాలుగు ఓవర్లలో 22 పరుగులిచ్చి ఒక వికెట్ పడగొట్టాడు. విప్రాజ్ నిగమ్ మూడు ఓవర్లలో 24 పరుగులిచ్చి ఒక వికెట్ దక్కించుకున్నాడు. కట్టుదిట్టమైన బౌలింగ్ తో ముంబై భారీ స్కోరు చేయకుండా ఢిల్లీ బౌలర్లు అడ్డుకున్నారు.



### సమీర్ రిజ్వీ విధ్వంసం

163 పరుగుల మోస్తరు లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ కు సమీర్ రిజ్వీ అద్భుతమైన ఇన్నింగ్స్ తో విజయాన్ని కట్టబెట్టాడు. ముంబై బౌలర్లను ఊచకోత కోస్తూ కేవలం 51 బంతుల్లోనే 90 పరుగులు చేశాడు. సెంచరీకి చేరువలో అవుటైనప్పటికీ జట్టుకు సునాయాస విజయాన్ని అందించాడు. అతడికి జతగా ఓపెనర్ పాతుమ్ నిస్సాంక 30 బంతుల్లో 44 పరుగులతో మంచి పునాది వేశాడు. చివర్లో డేవిడ్ మిల్లర్ 18 బంతుల 21 పరుగులతో అజేయంగా నిలిచి లాంఛనాన్ని పూర్తి చేశాడు.

### తేలిపోయిన ముంబై బౌలర్లు

ఢిల్లీ బ్యాటర్ల ధాటికి ముంబై బౌలర్లు చేతులెత్తేశారు. దీపక్ చాహర్ మూడు ఓవర్లలో 20 పరుగులిచ్చి ఒక వికెట్, మిచెల్ శాంట్నర్ మూడు ఓవర్లలో 22 పరుగులిచ్చి ఒక వికెట్ మాత్రమే తీశారు. కార్బిన్ బాష్ 3.1 ఓవర్లలో ఏకంగా 39 పరుగులు సమర్పించుకుని ఒక వికెట్ పడగొట్టాడు. రిజ్వీ దెబ్బకు బౌలర్ల వ్యూహాలన్నీ బెడిసికొట్టాయి. అద్భుతమైన బ్యాటింగ్ తో ఒంటిచేత్తో ఢిల్లీకి విజయాన్ని అందించిన సమీర్ రిజ్వీకి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది.








# 10న డెకాయిట్ విడుదల

## ట్రైలర్ విడుదల చేసిన చిత్ర బృందం

అడివి శేష్ హీరోగా రానున్న రొమాంటిక్ యాక్షన్ మూవీ 'డెకాయిట్' షానీల్ డియో దర్శకత్వం వహించిన ఈ సినిమాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించారు. ఏప్రిల్ 10న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు. వరుస విజయాలతో బాక్సాఫీస్ వద్ద తనకంటూ ఒక ప్రత్యేక బ్రాండ్‌ను క్రియేట్ చేసుకున్న హీరో అడివి శేష్. తన తదుపరి చిత్రం 'డెకాయిట్' తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. మృణాల్ ఠాకూర్‌తో ఆయన కెమిస్ట్రీ ఈ సినిమాకు మెయిన్ హైలైట్ కానుంది. ఈ చిత్రంతో ఏప్రిల్ 10న విడుదల కాబోతున్న తరుణంలో శేష్ వరుస ప్రమోషన్స్ లో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా ఓ ఇంటర్వ్యూలో తన సినీ ప్రయాణంలోని కీలక విషయాలను పంచుకున్నారు. ముఖ్యంగా తన సినిమాలను నమ్మి పెట్టుబడి పెట్టిన నిర్మాతలకు ఇప్పటివరకు నష్టాలు రాలేదని ఆయన గర్వంగా చెప్పుకొచ్చారు. 'ఇప్పటివరకు నాతో పని చేసిన ప్రొడ్యూసర్స్ అందరూ లాభాలు గడించారు. వాళ్ళు పెట్టిన ప్రతి రూపాయికి న్యాయం జరిగిందని నేను నమ్ముతున్నాను' అని శేష్ పేర్కొన్నారు. కేవలం నటుడిగానే కాకుండా, స్క్రిప్ట్ విషయంలో కూడా శేష్ తీసుకునే జాగ్రత్తలే ఆయన సినిమాల మినిమమ్ గ్యారెంటీ సక్సెస్‌కు కారణమని ఇండస్ట్రీ టాక్. అలాగే తన కెరీర్‌లో మర్చిపోలేని సినిమా గురించి ప్రస్తావిస్తూ.. గూఢచారి నా జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. ఆ సినిమా ఇచ్చిన సక్సెస్ వల్లే ఈరోజు నేను ఇలాంటి భారీ ప్రాజెక్టులు చేయగలుగుతున్నాను' అని ఎమోషనల్ అయ్యారు. ఆ సినిమాతో వచ్చిన గుర్తింపు శేష్‌ను కేవలం తెలుగులోనే కాకుండా పాన్ ఇండియా స్థాయిలో ఒక నమ్మకమైన హీరోగా నిలబెట్టిందన్నారు.



# రాముడు, పరశురాముడు.. రణ్‌బీర్ కపూరే

## ద్విపాత్రాభినయం గురించి వెల్లడించిన రణ్‌బీర్

ప్రకటించిన నాటినుంచే అందరి దృష్టిని ఆకర్షిస్తోంది 'రామాయణ'. ఇటీవల దీని టీజర్ విడుదలై మంచి స్పందనను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ ప్రాజెక్ట్ గురించి రణ్‌బీర్ ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఇందులో ఆయన ద్విపాత్రాభినయం చేసినట్లు తెలిపారు. ఇందులో రణ్‌బీర్ శ్రీరాముడితో పాటు పరశురాముడి పాత్రను కూడా పోషిస్తున్నట్లు స్వయంగా వెల్లడించారు. 'శ్రీ మహావిష్ణువు ఆరో అవతారం పరశు రాముడు. ఈ సినిమాలో శ్రీరాముడితో పాటు పరశు రాముడిగా కూడా నటించే అవకాశం రావడం నిజంగా నా అదృష్టంగా భావిస్తున్నా. ఇలాంటి సినిమాల్లో నటించేటప్పుడు బాడీ లాంగ్వేజ్ మాత్రమే కాదు.. ఆ పాత్రల వెనక ఉన్న ఆధ్యాత్మికతను, భావోద్వేగాలను లోతుగా అర్థం చేసుకోవడం ముఖ్యం. 'రామాయణ' చిత్రీకరణకు ముందు ఏడాది పాటు ఆ పాత్రల గురించి బాగా తెలుసుకున్నానని రణ్‌బీర్ తెలిపారు. ప్రస్తుతం 'రామాయణ'కు సంబంధించిన మరో వార్త కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమా కోసం ఓ ఓటీటీ సంస్థ భారీ డీల్‌కు ముందుకు వచ్చిందిట. కానీ, నిర్మాత నమిత్ మల్హోత్రా ఆ డీల్‌ను తిరస్కరించినట్లు తెలుస్తోంది. రెండు భాగాలకు కలిపి ఓటీటీ సంస్థ రూ.1000 కోట్లకు అడగ్గా.. ఆయన దాన్ని తిరస్కరించారట. ఈ డిజిటల్ హక్కుల విషయంలో ఆయన 'ధురంధర్' చిత్రబృందం వ్యూహాన్ని అనుసరించాలని చూస్తున్నట్లు బాలీవుడ్ మీడియా పేర్కొంది. మొదట పార్ట్ వన్‌తో డీల్ కుదుర్చుకుని అది విడుదలైన తర్వాత దానికి వచ్చిన స్పందనను బట్టి రెండో భాగానికి ఒప్పందం కుదుర్చుకోవచ్చని నిర్మాత భావిస్తున్నట్లు సమాచారం. రూ.4000 కోట్లతో అత్యంత భారీ బ్జడెట్‌తో ఈ ప్రాజెక్ట్ రానుంది. ఇప్పటికే మొదటి భాగం చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం దాని వీఎఫ్ఎక్స్ పనులు జరుగుతున్నాయి. రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ , సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. మొదటి పార్ట్ ఈ ఏడాది దీపావళికి, రెండోది 2027 దీపావళికి విడుదల కానున్నాయి. తాజాగా ఈ సినిమా రన్‌టైంకి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ఇటీవల అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో హాలీవుడ్ మీడియాతో 'రామాయణ్' సినిమా విశేషాలను పంచుకుంటున్న సమయంలో.. రణ్‌బీర్ కపూర్ అతడికి తెలియకుండానే సినిమా రన్‌టైం గురించి నోరు జారడు. ఈ సినిమా గురించి రణ్‌బీర్ మాట్లాడుతూ.. దాదాపు 6 గంటల ఎపిక్ విజువల్స్‌తో ఈ సినిమా రాబోతుంది. రామాయణం అనేది ఒక మహా కావ్యం. దీనిని ఏమాత్రం కుదించకుండా, ప్రతి కీలక ఘట్టాన్ని అద్భుతంగా వెండితెరపై ఆవిష్కరించేందుకే మేకర్స్ ప్లాన్ చేస్తున్నారని రణ్‌బీర్ తెలిపాడు.

# ఎల్లమ్మ కథకు దేవిశ్రీ అయితేనే సరిపోతాడు

## క్లారిటీ ఇచ్చిన దర్శకుడు బలగం వేణు



'బలగం' సినిమాతో ప్రేక్షకుల హృదయాలను హత్తుకున్న దర్శకుడు వేణు ఎల్దండి తన తదుపరి ప్రాజెక్ట్ 'ఎల్లమ్మ'తో మరోసారి భారీ అంచనాలను సృష్టిస్తున్నారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ పాన్ ఇండియా చిత్రంపై ఇప్పటికే ఇండస్ట్రీలో హాట్ టాపిక్ నడుస్తోంది. ఈ సినిమాలో హీరోగా నాని, నితిన్, బెల్లంకొండ సాయి శ్రీనివాస్ వంటి స్టార్స్ నటిస్తారని గతంలో ప్రచారం జరిగింది. అయితే అందరినీ ఆశ్చర్యపరుస్తూ, దర్శకుడు వేణు ఈ పాత్ర కోసం దేవి శ్రీ ప్రసాద్‌ని ఎంపిక చేశారు. ప్రపంచవ్యాప్తంగా సంగీత దర్శకుడిగా గుర్తింపు పొందిన దేవి శ్రీ ప్రసాద్ ఈ చిత్రంతో హీరోగా కొత్త ప్రయాణం ప్రారంభించ బోతున్నారు. ఇది ఆయన కెరీర్‌లో కీలక మలుపుగా భావిస్తున్నారు. ఈ నిర్ణయంపై వస్తున్న సందేహాలకు దర్శకుడు వేణు క్లారిటీ ఇచ్చారు. సినిమాలో తీసుకునే ప్రతి నిర్ణయం కథకు అనుగుణంగానే ఉంటుంది. 'ఎల్లమ్మ' కథకు ఒక ప్రత్యేకమైన బాడీ లాంగ్వేజ్ ఉన్న వ్యక్తి కావాలి. మొదట వేరే నటులను అనుకున్నా? కథ మారుతూ ఉ ఒడటంతో దేవి శ్రీ ప్రసాద్ అయితేనే సరిపోతారని భావించాం అని తెలిపారు. కథలోని సహజత్వం, భావోద్వేగాలను ప్రేక్షకులకు బలంగా చేరవేయడానికి దేవి సరైన ఎంపికగా కనిపించారని ఆయన వివరించారు. బలగంతో గ్రామీణ భావోద్వేగాలను అద్భుతంగా చూపించిన వేణు? 'ఎల్లమ్మ'లో కూడా అదే మట్టి వాసనను తెరపై ఆవిష్కరించబోతున్నారు. ఈ సినిమా కూడా ఎమోషనల్ డ్రామాగా ఉండబోతుందని సమాచారం. సంగీత దర్శకుడిగా ఎనలేని క్రేజ్ సంపాదించిన దేవి శ్రీ ప్రసాద్‌ని నటుడిగా ఎలా చూపిస్తారు? ఆయన పాత్రలో ఎంతవరకు ఒదిగిపోతారు? అన్న ఆసక్తి అభిమానుల్లో పెరుగుతోంది. టాలీవుడ్‌లో కొత్త ప్రయోగాలలు ఎప్పుడు అందరిలో ఆసక్తిని కలిగిస్తుంటాయనే విషయం మనకు తెలిసిందే. ఈ క్రమంలో వేణు దేవి శ్రీ ప్రసాద్ కాంబినేషన్ ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తిని రేకెత్తిస్తోంది.






# రామాయణం మూలకథ నుంచి తప్పకోరాదు

## ఆదిపురుష్ తప్పలను రామాయణలో చేయరాదు

ప్రభాస్ కథానాయకుడిగా ఓం రౌత్ దర్శకత్వంలో వచ్చిన 'ఆదిపురుష్' సినిమాపై దేశవ్యాప్తంగా తీవ్ర స్థాయిలో వ్యతిరేకత వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా డైరెక్టర్ నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న 'రామాయణ్' టీజర్‌పై దివంగత నటుడు దారసింగ్ కుమారుడు, నటుడు విందు దారసింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఇటీవల విడుదలైన రామ టీజర్‌లో రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడి లుక్ అద్భుతంగా ఉందంటూ ప్రశంసించిన ఆయన.. అదే సమయంలో మేకర్స్‌కు ఒక సున్నితమైన హెచ్చరిక చేశాడు. రామాయణం వంటి పవిత్ర కావ్యాన్ని తెరకెక్కించేటప్పుడు మూల కథ నుంచి ఏమాత్రం పక్కకు జరిగినా ప్రేక్షకులు అస్సలు ఒప్పుకోరని ఆయన స్పష్టం చేశాడు. దిగ్గజ నటుడు దారసింగ్.. గతంలో రామానంద్ సాగర్ రూపొందించిన 'రామాయణ్' సీరియల్‌లో హనుమంతుడి పాత్రలో జీవించి ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేశారు. ఆ జ్ఞాపకాలను గుర్తుచేసుకున్న విందు మాట్లాడుతూ.. రామాయణ్ టీజర్ చాలా అద్భుతంగా, ఎంతో అందంగా ఉంది. అయితే ఇక్కడ ఒక కఠినమైన నియమం ఉంది. రామానంద్ సాగర్ గారు తీసిన రామాయణం మనందరి హృదయాల్లో, మనస్సుల్లో బలంగా నాటుకుపోయింది. అది ఒక చరిత్ర, ఎప్పటికీ నెంబర్ వన్. ఇప్పుడు రాబోతున్న సినిమా ఆ స్థాయిని అందుకుంటే మాత్రం రికార్డులను తిరగరాసే సూపర్ హిట్ అవుతుంది. కానీ కథలో అనవసర మార్పులు చేసినా, పాత్రలను మరీ భయంకరంగా అసురుల తరహాలో చూపించినా జనాలు అస్సలు అంగీకరించరు అని విందు పేర్కొన్నాడు. గతంలో వచ్చిన 'ఆదిపురుష్' సినిమాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఇప్పటివరకు నేను చూసిన దాన్ని బట్టి తివారీ గారి 'రామాయణ్' చాలా మెరుగ్గా కనిపిస్తోంది. అసలు ఆదిపురుష్‌లో ఏం చూపించారో నాకే అర్థం కాలేదు. ఆ ట్రైలర్ చూసినప్పుడే ఆ సినిమా ఫ్లాప్ అవుతుందని నాకు అర్థమైపోయిందన్నారు.

Printed, Published and Owned by RAVU RAJITHA, Printed at KAKATHIYA PRINTERS, LN Colony, Uppal IDA, Uppal. Editor: RAVU NAGI REDDY. RAJAMUDRA PUBLICATIONS, Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, RNI NO : TELTEL/2024/86684, Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com